తీన్మార్
తెలుగు దినపత్రిక

## రాజ్యాంగానికి రక్షణ ఏది?

మనకు ఎన్నో పండుగలు వస్తాయి. కానీ, కుల, మత, ప్రాంతాల కు అతీతంగా దేశ ప్రజలంతా జరుపు కునే పండుగలు స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం. రెండు పండుగల సందర్భంగా త్రివర్ణ పతా కాన్ని ఆవిష్కరించి గౌరవవందనం చేయడం ప్రతిపౌ రుని విధి. గణతంత్ర దినోత్సవం అంటే రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు. ప్రపంచంలో వివిధ దేశా ల్లోని వివిధ దేశాల రాజ్యాం గాలన్నింటికన్నా మన రాజ్యాంగం విశిష్టమైనది. అత్యుత్తమమైనది. మనది లిఖితరాజ్యాంగం.షెడ్యూల్డ్ కులాలు, తెగలకు రిజర్వేషన్లు కల్పించడం కోసం రాజ్యాంగాన్ని సవరించినట్టే, ఇతర వెనుకబడిన తరగతులను (ఒబీసీలను) గుర్తించి రిజర్వేషన్లు కల్పించే అధికారం రాష్ట్రాలకు దత్తం చేయడానికి 127వ సవరణ చేశారు. సామాజిక న్యాయానికి మన దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు పెద్దపీట వేయడానికి రాజ్యాంగం కల్పించిన వెసులు బాటే కారణం. అంటరా నితనాన్ని నిర్మూలించేందుకు రాజ్యాంగం పెద్ద పీట వేసింది. సమాజం లో అన్నివర్గాల వారూ సమష్టిగా, సామరస్యంతో కలిసి మెలిసి జీవించాలని మన రాజ్యాంగం ఘోషిస్తోంది. సామాజిక న్యాయ సూత్రాల అమలులో చాలా వరకూ పురోగతి కనిపిస్తున్నా, మహిళా సాధికారత విషయంలో మన దేశం ఇంకా వెనుకబడే ఉంది. ఈ విషయాన్నే రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ప్రసార మాధ్యమాల ద్వారా దేశ ప్రజలకు ఇచ్చిన సందేశంలో పేర్కొన్నారు. ప్రభుత్వం శరీరమైతే, రాజ్యాంగం ఆత్మలాంటిదని రాజ్యాంగ నిపుణులు అభివర్ణించారు. రాజ్యాంగానికి కట్టుబడిన వారికే ఈ దేశంలో స్థానం. ప్రజల అవ సరాలు, సంక్షేమం, హక్కులు కాపాడటం కోసమే రాజ్యాంగానికి సవరణలు జరిగాయి. వ్యక్తి కన్నా దేశం గొప్పదన్న మౌలిక సూత్రం ప్రకారం మన దేశం రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ వస్తున్నది. రాజ్యాంగం మౌలిక సూత్రాలకు అను గుణంగానే చట్టసభలు శాసనా లను చేయాల్సి ఉంటుంది. చట్టసభలు రూపొందించే శాసనాలను పరిశీలించి, సమీక్షించే అధికా రం న్యాయ వ్యవస్థకు ఉంది. మన నాయకులు పార్లమెంటును దేవాలయంగానూ, రాజ్యాంగాన్ని భగవద్గీత, ఖురాన్, బైబిల్ వంటి పవిత్ర గ్రంథాలుగా అభివర్ణిస్తుంటారు. చట్టసభల సభ్యులు రాజ్యాంగంతో పాటు తమ మతగ్రం థాలపై ప్రమాణ స్వీకారం చేస్తుంటారు. దేవుని మీద ప్రమాణం చేస్తున్నామని చెబుతూ దేవునికి అపచారం చేస్తున్నట్టే, రాజ్యాంగంపై ప్రమాణం చేసి రాజ్యాంగానికి అపచారం చేస్తున్నారు. అయితే, రాజ్యాం గాన్ని వక్రీకరించేందుకు నాయకులు ప్రయత్నించినా, రాజ్యాంగం మౌలిక సూ త్రాలను మార్చే ప్రయత్నం ఎవ రూ ఇంతవరకూ చేయ లేదు. చేద్దామని ప్రయత్నించినా అది వారి వల్ల కాలేదు. మనది లౌకిక, ప్రజాస్వా మ్య, సమసమాజ, సర్వసత్తాక ప్రభుత్వమని రాజ్యాంగంలో రాసుకున్నాం. దేశంలో అన్నివర్గాలకూ ఎటువంటి వివక్ష లేకుండా వారి హక్కు లను పరిరక్షిం చుకోవాలని రాజ్యాంగం నిర్దేశిస్తోంది. డాక్టర్ అంబేద్కర్ నేతృత్వంలోని కమిటీ వివిధ దేశాల రాజ్యాంగాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి చెక్కుచె దరని రీతిలో మన రాజ్యాంగాన్ని రూపొందించింది. రాజ్యాంగ రూపక ల్పనకు దాదాపు మూడేళ్ళు పట్టింది. ప్రపంచంలోని వివిధ దేశాల్లో ఎన్ని సంక్షోభాలు వచ్చి నా, మన దేశం జాతీయ, అంతర్జాతీయ పరిణామాలను తట్టుకుని నిలబడగలిగిందంటే మన రాజ్యాంగం ర క్షక కవచంలా కాపాడటమే కారణం. షెడ్యూల్డ్ కులాలు, తెగలకు రిజర్వేషన్లు కల్పించడం కోసం రాజ్యాంగాన్ని సవరిం చినట్టే, ఇతర వెనుకబడిన తరగతులను (ఒబీసీలను) గుర్తించి రిజర్వేషన్లు కల్పించే అధికారం రాష్ట్రాలకు దత్తం చేయడానికి 127వ సవరణ చేశారు. సామాజిక న్యాయానికి మన దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు పెద్దపీట వేయడానికి రాజ్యాంగం కల్పించిన వెసులు బాటే కారణం. అంటరానితనాన్ని నిర్మూలిం చేందుకు రాజ్యాంగం పెద్ద పీట వేసింది. సమాజంలో అన్నివర్గాల వారూ సమష్టిగా, సామరస్యంతో కలిసి మెలిసి జీవించాలని మన రాజ్యాంగం ఘోషిస్తోంది. సామాజిక న్యాయ సూత్రాల అమలులో చాలా వరకూ పురోగతి కనిపిస్తున్నా, మహిళా సాధికారత విషయంలో మన దేశం ఇంకా వెనుకబడే ఉంది. ఈ విషయాన్నే రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ప్రసార మాధ్యమాల ద్వారా దేశ ప్రజలకు ఇచ్చిన సందేశంలో పేర్కొన్నారు. మహిళా సాధికారతను సాధించేందుకు పూర్వపు యూపీఏ ప్రభుత్వం తొలి మహిళా రాష్ట్రపతిగా ప్రతిభా పాటిల్‌ని ఎంపిక చేయగా, ప్రస్తుత ప్రధాని మోడీ చరిత్ర లో తొలిసారిగా గిరిజన మహిళను ఎంపిక చేశా రు. అయినప్పటికీ, మహిళా సాధికారతకోసం ఉద్దేశించిన చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల బిల్లు పార్లమెంటు గడప దాటడం లేదు. మహిళలపై లైంగిక దాడులను నిరోధించడానికి కేంద్రంలో అలనాటి యూపీ ఏ ప్రభుత్వం నిర్భయ చట్టాన్ని తెచ్చింది. రాష్ట్రాల పరిధి లో దిశ వంటి చట్టాలను తెచ్చాయి. అయినప్పటికీ మహి ళలపై లైంగిక దాడులు జరుగుతూనే ఉన్నాయి. అలాగే, గ్రామాల్లో పెత్తందారీ తనం, అంటరానితనం ఇంకా కొన్ని ప్రాంతాల్లో కొనసాగుతూనే ఉన్నాయి. రాజ్యాం గం కల్పించిన హక్కుకల గురించి ప్రజలకు అవగాహన లేకపోవడంవల్ల ఇటువంటివి జరుగుతు న్నాయన్న అభిప్రాయంలో నిజం ఎంతో ఉంది. సామా జిక న్యా యంతోపాటు మహిళా సాధికారత కోసం ఉద్య మాలు జరగాలి. రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నామని చెబుతూనే అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై చర్య లు తీసుకున్న పుడే రాజ్యాంగ రక్షణ జరిగి నట్టు.

# నాణ్యమైన విద్య పిల్లల హక్కు





భువనగిరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23(తీన్మార్ న్యూస్): "విద్య సామార్థ్యలు అందించటం ప్రభుత్వ చట్టభద్ద భాద్యత"" అనే అంశం ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వివిధ ప్రజా సంఘాల బాధ్యులు మాట్లాడుతూ జిల్లాలో దిగజారిన విద్యా ప్రమాణాలు మెరుగు పరచాలని డిమాండ్ చేస్తూ విద్యా సామర్థ్యాలు అందించడం ప్రభుత్వ చట్టబద్ద బాధ్యతగాగుర్తించాలని డిమాండ్ చేశారు. పాఠశాల విద్యా వ్యవస్థలో యుడిఐఎస్ఈ ఆధారంగా రాష్ట్రాలు మరియు జిల్లాల వారీగా పనితీరును లెక్కిస్తూ కేంద్ర ప్రభుత్వం "పెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ [PGI 2.0 2021-2022]" ను విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా పనితీరును గమనించినట్లయితే విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలలో మొత్తం 290 పాయింట్లకు 100 పాయింట్లతో మనరాష్ట్రం 28వ స్థానం, దేశంలోఉన్న 748 జిల్లాలకు గాను 697వ స్థానంలో యాదాద్రి జిల్లా నిలవడం ఆందోళన కలిగించే విషయం, ఇక పరిశీలించిన ఆరు అంశాలలో మొత్తం 600 పాయింట్లకు 297 పాయింట్లతో దేశంలో 622వ స్థానంలోనిలిచింది. నవంబర్,2021 లో దేశవ్యాప్తంగా నిర్వహించిన నేషనల్ అచీవ్ మెంట్ సర్వే ప్రకారం మన జిల్లాలో విద్యా సామర్థ్యాలను పరిశీలించినట్లయితే ఎనిమిదవ తరగతి విద్యార్థులు తెలుగు లో 45 శాతం, లెక్కలలో 31 శాతం, సామాన్య శాస్త్రం లో33 శాతం మరియు సాంఘీక శాస్త్రం లో 33 శాతం మరియు పదవ తరగతి విద్యార్థులు తెలుగు లో 38 శాతం, లెక్కలలో 29 శాతం, సామాన్య శాస్త్రం లో33 శాతం, సాంఘీక శాస్త్రం లో 34 శాతం మరియు ఇంగ్లీషు లో48 శాతం మాత్రమే తరగతి వారి విద్యా సామర్థ్యాలు కలిగి ఉన్నారు. సామాజిక వర్గాల వారీగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు ఇంకా ఎక్కువ ఆందోళన కరంగా ఉన్నాయి. ఎస్సి విద్యార్థులు 28 నుండి 51 శాతం , ఎస్టీ విద్యార్థులు 27 నుండి 43 శాతం, బీసీ విద్యార్థులు 28 నుండి 49 శాతం మాత్రమే విద్యా సామర్థ్యాలు కలిగి ఉన్నారు. ఇదే నివేదిక లో ప్రైవేటు పాఠశాలల విద్యా సామర్థ్యాలను పరిశీలించితే కొంచెం అటు ఇటు తప్ప పెద్దగా ఏమీ తేడా కనిపించడం లేదు. తెలంగాణ రాష్ట్రం మొత్తంగా 'అభ్యసన ఫలితాల'లో చూసినట్లియితే 204 పాయింట్లకు కేవలం 36.6 పాయింట్లతో దేశంలో 35వ స్థానంలో నిలువడం ఆందోళన కలిగించే విషయం. ఒక్క మేఘాలయ మాత్రమే తెలంగాణ కన్నా వెనుకబడి వుంది. ఈ నేపధ్యంలో రాష్ట్రం లోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలలో 6 నుండి 9 తరగతులు చదువుతున్న విద్యార్థుల సామర్థ్యాలను సామాజిక పరిశీలన చేయగా తరగతి వారి సామర్థ్యాల లో చాలా వెనుకబడి ఉన్నారని తెలిసింది. ఈ నివేదికల సారాంశం అంతా కూడా తెలంగాణలో విద్యా వ్యవస్థ పెద్ద సంక్షోభంలో ఉంది అని అర్థం అవుతుంది. నాణ్యమైన విద్యను అందించకపోవడం మూలంగా ప్రజలు ఎదుర్కొనే అనేక సామాజిక వెనుకబాటుకు ప్రభుత్వాలు బాధ్యత వహించ వలసి ఉంటుంది. ముఖ్యంగా తరతరాల వెనుకబాటుతనం కొనసాగుతుంది. తీవ్రమైన ఆర్థిక సామాజిక అసమానతలు కొనసాగుతాయి. రాజ్యాంగ స్ఫూర్తి అయిన సామాజిక న్యాయం అందకుండ ఉన్న అసమానలతో పాటు నూతన అసమానతలు పెరుగుతాయి. నైపుణ్యత లేని అసంఘటిత కార్మికులుగా, తక్కువ వేతనాలతో పేదరికం విషవలయంలోకి నెట్టబడతారు. నాణ్యమైన విద్య అందించకపోవడం అంటే రాజ్యాంగం కల్పించిన హక్కుల ఉల్లంఘనగా పరిగణించాలి. నాణ్యమైన విద్యను అందించే గ్యారంటీ ప్రభుత్వం చట్ట బద్ద బాధ్యత గా తీసుకోవాలి. రాష్ట్రంలో ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యా సంస్థలలో చదువుచున్న విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగు పరచడానికి ప్రభుత్వం యుద్ద ప్రాతిపదిక మీద తక్షణ చర్యలు చేపట్టాలి. విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి ప్రజా ప్రతినిధులు, విద్యా శాఖ అధికారులు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు, ప్రజాసంఘాల ప్రతినిధులు మరియు స్వచ్ఛంద సంస్థ కార్యకర్తలు ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందించే దిశగా చర్యలు చేపట్టే వరకు తమవంతు బాధ్యతను నిర్వర్తించాలని విజ్ఞప్తి. నాణ్యమైన విద్య కోసం ఉద్యమించడం సమానత కోసం పోరాటమే పిల్లలకు విద్యా సామర్థ్యాలు అందకపోవడం నూతన సామాజిక అసమానతలకు దారితీస్తుంది..నాణ్యమైన విద్య అందించకపోవడం అంటే రాజ్యాంగం కల్పించిన హక్కుల ఉల్లంఘనగా పరిగణించాలి. నాణ్యమైన విద్యను అందించే గ్యారంటీ ప్రభుత్వం చట్ట బద్ద బాధ్యత గా తీసుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమాని ఎర్ర శివరాజు సమన్వయం చేయగా యం.వి.ఎఫ్ స్టేట్ కో. ఆర్డినేటర్ జె భాస్కర్, సిఎసియల్ రాష్ట్ర కన్వీనర్ నిమ్మయ్య, సి.ఆర్.పి.ఎఫ్ సెక్రటరీ వి. వి. రావు, కె మల్లేశం జిల్లా కన్వీనర్ ఎ వినోదుకుమార్, ఏ ఐ పి ఏ జిల్లా కన్వీనర్ కొడారి వెంకటేష్, మదర్స్ అసోసియేషన్ బి రాంబాయి, సరోజినీ, రాధా, యాత్ర శివలింగం, పిలుపు అమరేందర్ రెడ్డి, పార మమత, షార్ప్ శ్రీరాములు, గాడ్స్ హార్ట్ ఫర్ ది నేషన్ స్థాన్లీ, స్కీడ్ భాను, డియస్పి నల్ల నరేందర్, వైస్సార్ టీపీ కన్వీనర్ ఎండీ అత్తహర్, బీఎస్పీ బట్టు రామచంద్రయ్య, రవీనందన్, రిటైర్డ్ టీచర్ వెల్లంకి పురుషోత్తం రెడ్డి, క్రిస్టాపర్, రూబెన్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

**- శిశు సంక్షేమ శాఖ మంత్రి తప్పుడు ప్రచారం ఆపాలి**

**- భారీ ర్యాలీ, ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా**

**- పాల్గొన్న ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శ పల్లా దేవేందర్ రెడ్డి**




దేవరకొండ, సెప్టెంబర్ 23(తీన్మార్ న్యూస్): అంగన్వాడీల సమ్మె పై రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తప్పుడు ప్రచారం ఆపాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, ఏఐటీయూ జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి తెలిపారు. దేవరకొండ లో జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో 13 వ రోజు జరుగుతున్న అంగన్ వాడీల సమ్మె లో బాగంగా ఈరోజు దేవరకొండ లో బారీ ర్యాలీ నిర్వహించి ఆర్డీఓ కార్యాలయం, ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ 13 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకుండ తప్పుడు లెక్కలతో రాష్ట్ర మంత్రి ప్రెస్ మీట్ పెట్టడడం సరికాదని అన్నారు. మన రాష్ట్రము కన్న వేరే రాష్ట్రాలలో వేతనాలు ఎక్కువ ఇచ్చేవారు ఉన్నారని అన్నారు. ఏడు సంవత్సరాలుగా రాష్ట్రంలో టిఎ, డిఎ ఇవ్వట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో సేవలు చేస్తూ తెలంగాణ ప్రగతి కి మూల స్తంబాలుగా పనిచేస్తున్న అంగన్వాడీ ల పై ముఖ్యమంత్రి చొరవ చూపాలని, శ్రమకు తగిన ఫలితం అందించాలి అని డిమాండ్ చేశారు. టీచర్ కు రిటైర్మెంట్ బెనిఫిట్ 10 లక్షలు, హెల్పార్ కు ఐదు లక్షలు ఇవ్వాలని, కనీస వేతనం రూ. 26,000/- ఇవ్వాలని, బిఎల్వో డ్యూటీ లు రద్దు చేయాలని కోరారు. ఏడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న టిఎ ,డిఎ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, అంగన్వాడిలపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కోశాధికారి జే.వెంకట రాములు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు వణం రాధిక, ఉపాధ్యక్షులు అరుణ, ప్రాజెక్ట్ నాయకులు నాగమణి, శాంతా బాయి, మణమ్మ, స్వప్న ప్రభావతి, సుజాత, విజయ, చేంద్రకల, ఎల్లమ్మ, లావణ్య, బగ్యమ్మ, జ్యోతీ, గోపిక, విజయ కుమారి, రాజమణి, నీలా, సంధ్య, పాతీమ, మంగా, రమా వెంకట్, శాంతా బాయి, సువార్త, పార్వతి, లక్ష్మి, కవిత, బొడ్డు పల్లి అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండలో ఘోర రోడ్డు ప్రమాదం వ్యక్తి దుర్మరణం





దేవరకొండ, సెప్టెంబర్ 23(తీన్మార్ న్యూస్): దేవరకొండ బస్టాండ్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగి వ్యక్తి దుర్మరణం చెందారు. బస్టాండ్ సమీపంలో జాతీయ రహదారిపై టిప్పర్ వాహనం ఢీకొనడంతో కొండమల్లేపల్లి మండలం, ఘాజీ నగర్ కి చెందిన నేనావత్ పంతులాల్ (56) అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు.

టిప్పర్ వాహన డ్రైవరు అతివేగంగా వాహనాన్ని నడపడంతో ఈ ప్రమాదం జరిగినట్టు స్థానికులు తెలిపారు. అతివేగంగా వాహనం నడిపిన డ్రైవర్ పై మరియు వాహన యజమానిపై కేసు నమోదు చేసి తగిన చర్య తీసుకోవాలని స్థానికులు గ్రామస్తులు రోడ్డుపై ధర్నా నిర్వహించారు. పోలీసులు తగిన చర్య తీసుకుంటామని హామీ ఇవ్వడంతో వారు ధర్నా విరమించారు. దేవరకొండ సీఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఎన్నికలకు అధికారులు సిద్ధంగా ఉండాలి

**- అదనపు కలెక్టర్ వీరారెడ్డి**



ఆలేరు, సెప్టెంబర్ 23(తీన్మార్ న్యూస్): ఎన్నికలకు సంబంధిత అధికారులు సిద్ధంగా ఉండాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి సూచించారు. శనివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆలేరు నియోజకవర్గ ఎలక్షన్ కి సంబంధించిన అధికారులకు అవగాహన సమావేశం నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులతోపాటు ఓట్ల తొలగింపు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్, ఏసిపిశివరాం రెడ్డి, నియోజకవర్గ తహశీల్దార్లు, ఎలక్షన్ సంబంధించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈదమ్మ దేవాలయ ప్రాంగణం లో ఘనంగా వినాయక చవితి వేడుకలు



**- అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన దేరంగుల రమేష్**

యాచారం, సెప్టెంబర్ 23(తీన్మార్ న్యూస్): యాచారం మండలం, మాల్ గ్రామ పరిధిలోని ఈదమ్మ దేవాలయ ప్రాంగణం లో గణేష్ ఉత్సవాలను గత 25 సంవత్సరాల నుండి ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా గణేష్ ఉత్సవాలను కనుల పండుగగా జరుపుకుంటూ భారీ వినాయక విగ్రహాని ప్రతిష్టించి, ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ అక్కడికి వచ్చిన భక్తులకు ప్రసాదాలను అందజేస్తున్నారు. రాత్రి వేళల్లో భజన కార్యక్రమాన్ని ప్రతిరోజు నిర్వహిస్తున్నారు. శనివారం రోజు దేరంగుల రమేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి మహిళలు, యువకులు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో వచ్చి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం ఈదమ్మ దేవాలయం కమిటీ సబ్యులు మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమానికి మాకు సహకరించిన అదేవిధంగా మాకు చందల ద్వారా గాని, వస్తువుల ద్వారా గాని, మాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వం ఫోటో వీడియో గ్రాఫర్లకు చేయూతనివ్వాలి


**- అధ్యక్షులు మాధవరెడ్డి**



రాజాపేట, సెప్టెంబర్ 23(తీన్మార్ న్యూస్): ప్రభుత్వం వీడియో ఫోటోగ్రాఫర్లకు చేయూతనివ్వాలని యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి కోరారు. రాజపేట మండలం ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిర్రు శీను వాసులు ఆధ్వర్యంలో శనివారం రాజపేట గాంధీ చౌరస్తాలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న ఫోటో ఎక్స్పో కార్యక్రమమును అక్టోబరు 6, 7, 8 తేదీల్లో కేబీఆర్ కన్వెన్షన్ హాల్ ఎల్బీనగర్ హైదరాబాద్ లో నిర్వహిస్తున్నట్లు విజయవంతం చేయాలని అందుకు సంబంధించిన పోస్టర్ ను యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భీమిడి మాధవ రెడ్డి రాజపేట మండల అసోసియేషన్ సభ్యులు తో ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఫోటోగ్రాఫర్లకు ప్రభుత్వం చేయూతనివ్వాలని, ఈ ఆధునిక టెక్నాలజీలో సెల్ ఫోన్లు జిఎస్టి ల రూపంలో ఫోటోగ్రాఫర్లకు ఎంతో నష్టం జరుగుతున్నదని, దీన్ని దృష్టిలో పెట్టుకొని ఫోటోగ్రాఫర్లకు ప్రభుత్వం సహాయం చేయాలని ప్రతి ఫోటోగ్రాఫర్ కి గృహలక్ష్మి పథకంలో ఇల్లు నిర్మించి ఇవ్వాలని రైతుబంధు తరహాలో ఫోటోగ్రాఫర్ బంధు కూడా ఇవ్వాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఫోటోగ్రాఫర్ కి రూ.4000/- రూపాయల పెన్షన్స్ ఇవ్వాలని ప్రతి ఫోటోగ్రాఫర్ కి ప్రతి బ్యాంకులో సబ్సిడీతో కూడిన రుణాలు రాష్ట్ర ప్రభుత్వం తరపున గుర్తింపు కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భీమిడి మాధవ రెడ్డి, కోశాధికారి కుమారస్వామి, రాజపేట మండలం ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిర్రు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు చాట్లపల్లి సిద్ధులు, కోశాధికారి ఎలగందుల శ్రీనివాసు, జిల్లా కార్యవర్గ సభ్యులు బిర్రు సురేష్, పెంట రాజు, మండల సభ్యులు కటకం శ్రీనివాసు, ఐరన్ నరసింహులు, మల్యాల భరత్, బింగి శివ, ఉపేందర్, శేఖర్, కరుణాకర్, రాజు లు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు రాజపేట మండల పక్షాన చేనేత శాలువలతో సత్కరించి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. అంతకుముందు రాజపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన గణనాధునికి ప్రత్యేక పూజలు చేశారు.

# బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ వేములపల్లి

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి**



ములుగు, సెప్టెంబర్ 23 (తీన్మార్ న్యూస్): వెంకటాపూర్ మండలం రాజేశ్వరరావుపల్లి సర్పంచ్ రమ రవీందర్ ములుగు జడ్పి కార్యాలయ ఆవరణలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ములుగు జడ్పీ చైర్మన్ బారాస పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై ఇతర పార్టీల నుండి భారీగా చేరికలు జరుగుతున్నట్లు తెలిపారు పార్టీలో చేరిన వారికి సముచిత గౌరవం దక్కుతుందన్నారు. ములుగు నియోజకవర్గంలో బారాస జండా ఎగురాలి ప్రతిపక్షాల అసత్యపు ప్రచారాలను తిప్పి కొట్టాలి పోరాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని అన్నారు వ్యవసాయ రంగంలో విప్లాత్మకమైన మార్పులు తెచ్చారని ఈరోజు రైతులు అంతా సంతోషంగా సేద్యం చేసుకున్నారంటే ఆ ఘనత సీఎం కేసీఆర్ దే అని కొనియాడారు. ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ అభివృద్ధి పథకాలు మన తెలంగాణ రాష్ట్రంలోనే సీఎం కెసిఆర్ నేతృత్వంలోనే అమలవుతున్నాయని రాష్ట్రంలోని సబ్బండ వర్గాలు సంతోషంగా ఉంటున్నారు అంటే సీఎం కేసీఆర్ ముందు చూపు వలనే అని అన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ రామా రవీందర్ సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న పథకాల ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి నాయకత్వంలో ములుగు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తాము బారాసలో చేరుతున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో బారాస పార్టీ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి విజయం కోసం ఆహోర్నిశలు పనిచేస్తామని అందరం కలిసి నాగజ్యోతిని అధిక మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్, జవహర్ నగర్ సర్పంచ్ శనిగరపు రామా రమేష్, సీనియర్ నాయకులు మల్క రమేష్, బూరుగుపేట ఎంపీటీసీ కందరపు మధుకర్, రైతుబంధు జిల్లా కమిటీ సభ్యులు కూరెళ్ళ రామాచారి, జాగృతి అధికార ప్రతినిధి అంతటి రాము, మేడారం డైరెక్టర్ తండ రమేష్ రామంజపూర్, వార్డ్ సభ్యులు అనిల్, రాజేశ్వరరావు పల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రశాంత్, లక్ష్మీదేవిపేట గ్రామ కమిటీ అధ్యక్షులు గట్టు శ్రీనివాస్, మండల పార్టీ ఉపాధ్యక్షులు నరిగ రాజ్ కుమార్, ఉమ్మడి సాంబయ్య పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ ఆశాడపు దేవేందర్ యువజన జిల్లా అధ్యక్షులు కోయిల మహేష్ రాయ సాయం శ్రీనివాస్ రెడ్డి అలిమియా పాలంపేట మాజీ సర్పంచ్ కారు పోతుల సత్యం ప్రముఖులు పార్టీ కుటుంబ సభ్యులు పెద్దలు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి






మక్తల్, సెప్టెంబరు 23(తీన్మార్ న్యూస్): అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్, వేతనంతో కూడిన వేసవి సెలవులు ఇవ్వాలి టిడిపి జిల్లా నాయకులు మసూన్ రెడ్డి విజేఆర్ ఫౌండేషన్ అధినేత వరకటం జనార్దన్ రెడ్డి మద్దతు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. జేఏసీ సంఘాలు ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె పిలుపులో భాగంగా శనివారం నాడు మఖ్తల్ మండల కేంద్రంలో అంగన్వాడీలు చేస్తున్న 13 వరోజు సమ్మె రిలే నిరాహార దీక్షలో విజిఆర్ ఫౌండేషన్ అధినేత వరకట్నం జగన్ రెడ్డి టిడిపి జిల్లా నాయకులు మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా గా పాల్గొని వారి నీఉద్దేశించి మాట్లాడారు. గత 48 సంవత్సరాల నుండి ఐసిడిఎస్ లో తెలంగాణ రాష్ట్రంలో 70000 మంది అంగన్వాడి ఉద్యోగులు చాలీచాలని వేతనాలు తీసుకుంటూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారని అన్నారు. వీరిని రాష్ట్ర ప్రభుత్వం కట్టు బానిసల్ల వెట్టిచాకిరి చేయిస్తూ శ్రమ దోపిడికి గురి చేస్తుందని, వీరందరినీ షరతులు లేకుండా పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు బెదిరింపులు మానుకొని రాష్ట్ర జేఏసీ నాయకత్వాన్ని చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. కనీస వేతనం 26000 చెల్లించాలని, పింఛన్ ఈఎస్ఐ పీఎఫ్ వర్తింపజేసి ఇతర సదుపాయాలు కల్పించాలని మధుసూదన్ రెడ్డి, వరకటం జనార్దన్ రెడ్డి డిమాండ్ చేశారు. గ్రాట్యూటీ అమలు చేయాలని, ఉద్యోగ విరమణ అనంతరం టీచర్లకు పది లక్షలు, ఆయలకు ఐదు లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ వయసు 65 ఏళ్ల నుండి 60 సంవత్సరాలకు తగ్గించాలని వారికి ఐదు లక్షల ప్రమాద బీమా అమలు చేయాలని ఉద్యోగ పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. పిల్లలకు ఐదు రూపాయలు, గర్భిణులు బాలింతలకు పది రూపాయల చొప్పున ఆరోగ్య లక్ష్మి మెనూ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. పై విషయాలు అన్నీ కూడా తీసుకెళ్తానని వరకటం జనార్దన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో , సిఐటియు జిల్లా నాయకులు గోవింద్ పుంజనూర్ ఆంజనేయులు రాజ్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు కిరణ్, రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు భగవంతు పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు శారద, మద్దతు తెలియజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ మంజుల తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా కార్యదర్శి అంగన్వాడీలు విజయలక్ష్మి మంజుల, నర్సింగమ్మ, సుజాత, అనిత, అనురాధ, రాజేశ్వరి, రాధిక, భాగ్యలక్ష్మి, సునీత, గిరిజ , వాయిదా బేగం వెంకటమ్మ, ఉమాదేవి మణెమ్మ, శ్రీలత, తిరుపతమ్మ, ప్రమీల, పద్మ, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి రూపురేఖలు మార్చిన సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**– గతంలో రోడ్ కట్ చేయడానికి భయపడ్డ నాయకులు**

**– ఇప్పుడు అందర్నీ ఒప్పించి, మెప్పించి రోడ్డు కట్ చేసి పనులు పూర్తి చేసిన నాయకుడు**





వనపర్తి టౌన్, సెప్టెంబర్ 23(తీన్మార్ న్యూస్): వనపర్తి పట్టణానికి చుట్టుపక్కల నియోజకవర్గం ప్రజలు వచ్చినప్పుడు ఇరుకు రోడ్లతో ఇబ్బందికరమైన రవాణా వ్యవస్థ, పాలకులు వనపర్తి పట్టణ అభివృద్ధిని పట్టించుకునే వాళ్లే కాదు. టౌన్ లోకి ప్రవేశించాలన్నా, వనపర్తి పట్టణము దాటాలన్నా రెండు గంటలు పడుతుండే, గతంలో రోడ్డు కటింగ్ చేస్తే మాకే వ్యతిరేకమొస్తదేమోననీ, చాలా సంవత్సరాలగ వనపర్తి అభివృద్ధికి నోచుకోలేదు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత తనను గెలిపిస్తే వనపర్తి పట్టణాన్ని అందరి ఆమోదంతో రోడ్డు కటింగ్ చేసి వనపర్తి పట్టణాన్ని సుందరంగా చేస్తానని ముందరకు వచ్చిన నాయకుడు, ప్రజల మనిషి, కష్టాన్నే నమ్ముకున్న రైతుల పాలిట దేవుడు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఈరోజు వనపర్తి పట్టణాన్ని అందంగా తీర్చిదిద్దుతూ భవిష్యత్తు తరాల ప్రజలకు ఆదర్శంగా నిలిచాడు. జమ్మి చెట్టు నుండి మర్రికుంట వరకు, వివేకానంద చౌరస్తా నుండి నాగవరం వరకు, అంబేద్కర్ చౌరస్తా నుండి గాంధీచౌక్, చిట్యాలరోడ్డు వరకు విశాలంగా రోడ్ల నిర్మాణం చేస్తూ వనపర్తి పట్టణ ప్రజల హృదయాలలో నిలుస్తూ, ముందుకు సాగుతున్న నాయకుడు.

# మిషన్ భగీరథ చివరి దశ పనులను వెంటనే పూర్తి చేయాలి

**– హెలిపాడ్ కోసం స్థల పరిశీలన**

**– జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్**





వనపర్తి టౌన్, సెప్టెంబర్ 23(తీన్మార్ న్యూస్): ఈనెల 29న వనపర్తి జిల్లాలో పర్యటించనున్న తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ శాఖ. ఐటి శాఖ, పారిశ్రామిక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు తో ప్రారంభించనున్న బుగ్గ పల్లి తాండ మిషన్ భగీరథ చివరి దశ పనులను వెంటనే పూర్తి చేయాలని, వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. శనివారం ఉదయం బుగ్గపల్లి తాండ దగ్గర జరుగుతున్న చివరి దశ మిషన్ భగీరథ పనులను జిల్లా కలెక్టర్ మిషన్ భగీరథ సంబంధించిన శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. త్వరలో రాష్ట్ర మున్సిపల్ శాఖ ఐటీ శాఖ. పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయనున్నందున పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అక్కడ జరుగుతున్న ప్లాంటేషన్ పనులు పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. అదేవిధంగా కొత్తకోట మండలం సంకి రెడ్డిపల్లి దగ్గర హెలిపాడ్ కోసం స్థల పరిశీలన చేశారు. తదనంతరం కొత్తకోట దగ్గర పిఎస్పిఎస్ సందర్శించి అక్కడ పిఓఎఫ్ మిషన్ పనిచేయు విధానం పై పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పనుల నాణ్యతపై అధ్యక్షులు వంశీచందర్ రెడ్డి ని అభినందించారు. చిత్రంలో ఎస్ఈ జగన్మోహన్, డిఆర్డిఓ నరసింహులు, ఆర్అండ్ బి డిప్యూటీ దానయ్య, ఆర్డబ్ల్యూఎస్ మెగా రెడ్డి, పెద్దమందడి ఎంపీడీవో అఫ్జల్, జిల్లా కార్పొరేటివ్ డైరెక్టర్ వంశీ చందర్ రెడ్డి, వనపర్తి జిల్లా కలెక్టర్ సిసి కిరణ్ కుమార్ రెడ్డి, తదితర శాఖల అధికారులు, కలెక్టర్ వెంట ఉన్నారు.


# బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**– 29న జరిగే కేటీఆర్ సభ విజయవంతం చేయాలి**

**– ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్ రెడ్డి**



వనపర్తి టౌన్, సెప్టెంబర్ 23(తీన్మార్ న్యూస్): వనపర్తి పట్టణంలో 12వ వార్డు రాజనగరంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా వనపర్తి నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్ రెడ్డి హాజరైనారు. ఈ సమావేశంలో ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ, గౌరవ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ద్వారా వనపర్తి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, పట్టణంలో జరిగిన అభివృద్ధి మరియు ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న ప్రజా సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి చర్చించి వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈనెల 29న ఐటీ శాఖ మరియు పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు కేటీఆర్ వనపర్తిలో పలు అభివృద్ధి



కార్యక్రమాల శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాలకు విచ్చేయుచున్న శుభ సందర్భంగా వనపర్తి పాలిటెక్నిక్ గ్రౌండ్లో జరిగే సభను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో వనపర్తి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, గొర్రెల కాపరుల జిల్లా అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, మాజీ ఎంపీపీ సతీష్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్ అలివేలు గోపాల్, తెలంగాణ రాష్ట్ర మార్కెట్ డైరెక్టర్ విజయ్, మాజీ ఎంపీటీసీ విజయమ్మ, వైస్ చైర్మన్ బాలచంద్ర యాదవ్, డైరెక్టర్లు సంజీవ్, సాగర్, బలరాం, టౌన్ పార్టీ ఉపాధ్యక్షులు బుచ్చిబాబు, పార్టీ అధ్యక్షులు అంజయ్య, వడ్డే రాజు, ప్రధాన కార్యదర్శి రంజిత్ కుమార్, ముద్దంగుల యాదగిరి, బండి చెంద్రియా, మీడియా సెల్లు కట్టమోని బాలస్వామి యాదవ్, యూత్ అధ్యక్షులు కర్ణాకర్, కుమ్మరి సతి, వివిధ హోదాల ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి

**– రూ.2.06 లక్షల సిఎమ్ఆర్ఎఫ్ అందజేసిన ఎమ్మెల్యే మంచిరెడ్డి**





ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 23 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని వివిధ గ్రామాలు, కాలనీలకు చెందిన సంక్షేమ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం రోజు ఉదయం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై చర్చించి, వినతి పత్రాలు, ఆహ్వాన పత్రికలు అందజేశారు. సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం యాచారం మండలం మేడిపల్లి నక్కర్త గ్రామానికి చెందిన ఏ. యాదయ్య కి రూ.60,000/- రూపాయలు, ఎన్. నరసమ్మ కి రూ.32,000/- రూపాయలు, ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామానికి8 చెందిన కే.లాలయ్య కి రూ.32,000/- రూపాయలు, బీ కిష్టమ్మ కి రూ.30,000/- రూపాయలు, ఎస్ శేఖర్ కి రూ.24,000/- రూపాయలు, ఏ మంజుల కి రూ.16,000/- రూపాయలు, ఎండి సలామ్ బేగం కి రూ.12,000/- రూపాయలు మొత్తంగా 2,06,000 రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మంజూరు చేయించి అందజేశారు.

# వనపర్తి దిశా దశా మార్చిన అభివృద్ధి ప్రదాత నిరంజన్ రెడ్డి

**– బారాసా జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్**



వనపర్తి టౌన్, సెప్టెంబర్ 23(తీన్మార్ న్యూస్): వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు దాదాపు 23 అంశాలను ప్రారంభం చేయడానికి ఈనెల 29న వనపర్తికి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ వస్తున్న సందర్భంగా శనివారం వనపర్తి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గానికి వరాల జల్లు కురిపించి నందువలన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నాము. ఎన్నడు లేనటువంటి అభివృద్ధిని అదినాతనమైన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నూతనంగా వస్తా ఉంది. 50 సంవత్సరాల చరిత్రలో వనపర్తికి టౌన్ ఆడిటోరియం లేదు ఆరు కోట్లతో గొప్ప ఆడిటోరియం ఎర్పరచుకోబోతున్నాం. నిరుద్యోగ కల్పన కోసం నిరుద్యోగ పారదలడం కోసం మంత్రి నిరంజన్ రెడ్డి కృషితో ఐటీ టవర్ ఏర్పరచుకో పోతున్నాం. అదేవిధంగా ప్రజల రహణా కొరకు బైపాస్ రోడ్డు ను 84 కోట్లతో ప్రారంభించబోతున్నాం. తెలంగాణ ఉద్యమ స్పూర్తి ప్రదాత జయశంకర్ పేరు మీద ఒక కాలనీ ఏర్పాటు చేసి ఆయన విగ్రహాన్ని కూడా ఆరోజు మనం ఏర్పాటు చేసుకోబోతున్నాం అని తెలిపారు. అదేవిధంగా అదినాతనమైన అంగులతో లైబ్రరీని పాఠకులకు సురవరం ప్రతాపరెడ్డి పేరు మీద ప్రారంభించకపోతున్న. వీటితోపాటు మనకు సరిపడా మంచినీటి సౌకర్యమును 34 కోట్లతో ప్రారంభించబోతున్న. వనపర్తి జిల్లాను రాష్ట్రంలోనే తలమాణికంగా నిలుపుతున్న వనపర్తి అభివృద్ధి ప్రదాత మంత్రి కి ధన్యవాదాలు తెలిపారు. వనపర్తి జిల్లాకు మెడికల్ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల, ఫిషరీస్ కళాశాల, నర్సింగ్ కళాశాల, కళాశాల ఆడిటోరియం, వేస్టేజ్ మార్కెట్, పాలిటెక్నిక్ కళాశాలకు మరమ్మతులకు నిధులు, విశాలమైన రోడ్ల నిర్మాణం అనేకమైన పనులకు నూతన వరుడిని సృష్టిస్తున్న ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డికి, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ కి, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈనెల 29న నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులు యువకులు వృద్ధులు మహిళా సంఘాలు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో భజనలు చేసిన ఆర్యవైశ్య మహిళలు







రాజపేట, సెప్టెంబర్ 23(తీన్మార్ న్యూస్): రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయంగా, ఘనంగా కొనసాగుతున్నాయి. శనివారం ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ గణనాథునికి పూజలు చేయగా నంగునూరు సోమయ్య, ప్రణవి దంపతులు పూజల్లో పాల్గొన్నారు. మహిళలు మంగళ హారతులతో పూజలు చేశారు. అంతకు ముందు రోజు రాత్రి ఆర్యవైశ్య మహిళలు శ్రీ లలిత సహస్ర నామార్చన పారాయణ కార్యక్రమం సామూహిక కుంకుమార్చనలు భజన కార్యక్రమాన్ని సామూహికంగా చేపట్టారు. ఆర్యవైశ్య మహిళలు కూడా భజన కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనడం విశేషం. అనంతరం తీర్థప్రసాద వితరణ సామూహికంగా అల్పాహార కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు మహిళలు కుటుంబ సభ్యులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా సాంప్రదాయంగా శాస్త్రోక్త0గా, నిరాడంబరంగా కార్యక్రమాలను నిర్వహిస్తూ రామకృష్ణ సాయి మందిరంలోని నవరాత్రి ఉత్సవాల వినాయకుడు ప్రత్యేక పూజలు భజనలు విశేష కార్యక్రమాలు నిత్యం జరగడం పట్ల ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మార్త జగదీశ్వర్, ఇమ్మడి శ్రీనివాసులు, ఇమ్మడి నర్సింలు, నంగునూరు సత్యనారాయణ, రాజు, సోమయ్య బెజుగం నాగభూషణం, సంతోష్, బెజుగం శ్రీనివాసులు మా శెట్టి శ్రీనివాసులు, పుల్లూరు శ్రీనివాసులు పులిగిల్ల శ్రీనివాసులు, బెజుగం సత్యనారాయణ, నాళ్ళ శేఖర్ బెజగం చంద్రశేఖర్ బుడుమ సత్యనారాయణ, గంగిశెట్టి సంతోష్ కుమార్, ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు. ఆదివారం చిత్రాన్న మహా నైవేద్య పూజా కార్యక్రమం ఉంటుందని భక్తుల అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# అంగన్ వాడి శక్తి ఏమిటో గత ప్రభుత్వాలను అడిగి తెలుసుకో కెసిఆర్

- మట్టి ఖర్చులతో సరి పెడితే ఊరుకోం
- అధికారులు ఫోజుల కోసమే తాళాలు పగలగొట్టారు
- ప్రభుత్వానికి నిద్ర లేకుండా చేసిన ఘనత ఈ సమ్మెదే
- మంత్రి మాటలన్నీ పచ్చి అబద్ధాలు
- సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మె ఆపేది లేదు
- మా బలం బలగం రుచి చూపిస్తాము
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి





నల్లగొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23(తీన్మార్ న్యూస్): బలం బలగం ప్రభుత్వ యంత్రాంగం ఉంది. ఏదైనా చేయవచ్చని ముఖ్యమంత్రి కెసిఆర్ అనుకుంటున్నారు. ఆయనకు అనుభవం తక్కువ అంగన్వాడిలా సత్తా ఏంటో తెలవదు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు, కాంగ్రెస్ పార్టీకి బాగా తెలుసు. అంగన్వాడీల సమస్యలను సామరస్యంగా పరిష్కరించకుంటే వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామని, మట్టి ఖర్చులతో సరిపెడితే ఊరుకునేది లేదు. అని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అంగన్వాడీ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ పి.జయలక్ష్మి తీవ్రస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని, 26వేల కనీస వేతనం ఇవ్వాలని, టీచర్లకు 10 లక్షల రూపాయలు, ఆయాలకు 5 లక్షల రూపాయల బెనిఫిట్ లు ఇవ్వాలని, పని భారాన్ని తగ్గించాలని పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ జిల్లా కేంద్రంలోని సిడిపిఓ కార్యాలయం ఎదుట అంగన్వాడి ఉద్యోగులు చేస్తున్న సమ్మె శనివారానికి 13వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో తెలంగాణ రాకముందు ఈ పోరాటం జరిగిందో నేడు అంగన్వాడీలు వచ్చేస్తున్న పోరాటం అదే స్థాయిలో ఉందని రాష్ట్రవ్యాప్తంగా సమ్మెపై చర్చ జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగానికి నిద్ర లేకుండా చేస్తున్న సమ్మెగా అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె చరిత్రలో నిలిచిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధ ధోరణిలో సమ్మెకు ఆటంకాలు కల్పించే విధంగా చర్యలు చేపడుతున్న అంగన్వాడి ఉద్యోగులు ఎక్కడ వెనకడుగు వేయకుండా డి అంటే డి అనే విధంగా కేసీఆర్ కు సవాల్ విసురుతున్న పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పాటు కాకమందు అనేక విషయాలలో హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు వాటిని పూర్తిగా విస్మరించాలని విమర్శించారు. అంగన్వాడీలు వర్కర్లు కాదని టీచర్లు అని పేర్కొన్న కెసిఆర్ వారి సమస్యలను పరిష్కరించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, స్వరాష్ట్రంలో కూడా అంగన్వాడి ఉద్యోగులు తిరిగి వెనక్కి చూసుకుంటే చాలీచాలని వేతనాలతో పూర్వ పరిస్థితి ఉందని ఆవేదన చెందారు. మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడే మాటలు పచ్చి అబద్దాలని మండిపడ్డారు. తమిళనాడు, పాండిచ్చేరిలో అంగన్వాడీ ఉద్యోగుల విషయాలపై మాట్లాడమంటే ఆ రెండు రాష్ట్రాలను మినహాయించి మిగతా రాష్ట్రాలని పరిస్థితుల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. కేరళలో 12000 వేతనం ఇస్తే 6000 రూపాయలు ఇస్తున్నారని మంత్రి చెప్పడం దౌర్భాగకరమన్నారు. అంగన్వాడీ ఉద్యోగులకు జీతం ఎంత ఉందో తెలియని మంత్రి ఏలా ఆ పదవిలో రాణిస్తున్నారు అర్థం కావడం లేదన్నారు. అంగన్వాడీ ఉద్యోగులపై ఏమాత్రమైన మంత్రికి అవగాహన ఉందా అని ప్రశ్నించారు. రోడ్డుపైకి వచ్చి సమ్మె చేస్తున్న అంగన్వాడి ఉద్యోగులతో కాకుండా ఇతర సంఘాలు ఉద్యోగు నాయకులతో చర్చలు జరపడం ఎంతవరకు సబమన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో అంగన్వాడీ టీచర్లకు సంక్షేమ పథకాలను అన్నింటిని దూరం చేశారని విమర్శించారు. అస్సాం లో ఆరు లక్షలు, పశ్చిమబెంగాల్లో మూడు లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందిస్తున్నారని, తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కనీసం సుప్రీంకోర్టు తీర్పును కూడా అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా సమ్మె చేస్తున్న కూడా పోలీసులతో పోరాటం ఆపాలని చూస్తున్నారని మండిపడ్డారు. అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టిన అధికారులు అంగన్వాడి ఉద్యోగులు చేసే ప్రతి పనిని చేయాలని డిమాండ్ చేశారు. ఇదే విషయాన్ని అధికారుల ముందు ప్రస్తావించగా తాము చేయలేమని పేర్కొన్నట్లు చెప్పారు. కేవలం ఫోటోల కోసమే తాళాలు పగలగొట్టారు తప్ప అంగన్వాడీలు చేసే పనులను అధికారులు చేయలేరనిస్పష్టం చేశారు. తాళాలు పగలగొట్టిన వారిపై ఇప్పటికే కేసులు పెట్టామని తెలిపారు. తాళాలు పగలగొట్టి తెలంగాణ ప్రభుత్వంలో 48 ఏళ్ల అంగన్వాడీ ఉద్యోగుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రతికున్నప్పుడు కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఉంటే చనిపోయాక టీచర్లకు 20000 ఆయాలకు పదివేల రూపాయలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం సిగ్గుచేటని విమర్శించారు. మట్టి ఖర్చులతో సరి పెడితే ఊరుకోమని డప్పు చప్పుడు తో కేసిఆర్ శివయాత్ర చేస్తామని హెచ్చరించారు. ఆర్టీసీ ఉద్యోగులను, జూనియర్ పంచాయతీ కార్యదర్శులను, కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించిన ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగులు ఏం పాపం చేశారని విస్మరిస్తున్నారని ప్రశ్నించారు. కార్యకర్తగా ఉన్న పేరును టీచర్ గామారిస్తే కడుపు నిండదని పేర్కొన్నారు. అంగన్వాడీల ఉద్యోగాల విషయంలో తప్పు చేసింది ప్రభుత్వమేనని ఆ తప్పును సరిదిద్దుకోవాలని డిమాండ్ చేశారు. సమ్మె చేస్తున్న నాయకులను కాదని మంత్రి చర్చలు జరిపితే చలో హైదరాబాద్ చలో ప్రగతి భవన్ కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు.

**టీఎన్జీఓ నాయకులరా భజనలు ఆపండి...తుమ్మల వీరారెడ్డి**

కొంతమంది టీఎన్జీఓ నాయకులరా సంఘాల పేరు తో అంగన్వాడి ఉద్యోగుల మధ్య చిచ్చుపెట్టి సమ్మెలో పాల్గొనకుండా చేస్తున్నారని ప్రభుత్వానికి చేస్తున్న భజనను ఆపాలనని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. ఉద్యోగులలో పోరాటాలు చేయాలనే స్ఫూర్తి ఉన్న ఉద్యోగ సంఘాల నాయకులు ప్రభుత్వాలకు భజన చేయడం సిగ్గుచేటు అని అన్నారు. గౌరవ వేతనాలపై చేస్తున్న అంగన్వాడీ టీచర్లు తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ల సభ్యులు ఎలా అవుతారో చెప్పాలని అన్నారు. నల్లగొండ జిల్లాలో 24వ తేదీన లబ్ధిదారుల నుండి ప్రజల నుండి సమ్మె కు మద్దతు గా సంతకాల సేకరణ చేయాలి.25 తేదీన మండల, పట్టణ కేంద్రాలలో రాస్తారోకులు ఒక గంట పాటుచేయాలి. 26 తేదీన నియోజకవర్గ కేంద్రాలలో కార్మిక ఉద్యోగ సంఘాలతో నిరసనలు 27 తేదీన వినాయక దేవుళ్లకు వినతి పత్రాలు ఇచ్చి ఉద్యోగుల పట్ల కెసిఆర్ కు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుకోవాలి. 29 తేదీన లబ్ధిదారులు, పిల్లల మద్దతుతో నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పొడిచెట్టి నాగమణి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే విజయలక్ష్మి, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోతేపాక వినోద్ కుమార్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, పోలే సత్యనారాయణ, సలివోజు సైదాచారి, అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్టు నాయకురాలు ప్రమీల, ప్రకృతాంబ, యాదమ్మ, విజయ, మంగ, భారతి, రేణుక, కళ్యాణి, సునీత, సరిత తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**- మదనాపురం బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు వడ్డె రాములు**



దేవరకద్ర ప్రతినిధి, సెప్టెంబర్ 23(తీన్మార్ న్యూస్): దేవరకద్ర నియోజకవర్గం, చిన్న చింతకుంట మండలం అనారోగ్యంతో పార్టీ కార్యకర్త మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మదనాపురం మండలం, బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు వడ్డె రాములు మండల నాయకులతో కలిసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచన మేరకు రూ.5000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మదనాపురం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వెంకట్రాములు, దుప్పల్లి ఎంపీటీసీ లక్ష్మి నారాయణ, సీనియర్ నాయకులు రాజవర్ధన్ రెడ్డి, ఉప సర్పంచుల సంఘం అధ్యక్షులు మనివర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో నూతన మండలంగా మల్లంపల్లి

**హామీ నిలబెట్టుకున్న మంత్రి సత్యవతి రాథోడ్**

**మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన మల్లంపల్లి ప్రజలు**

ములుగు, సెప్టెంబర్ 23 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లాలోని మల్లంపల్లిని నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం జీవో జారీ చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ ముఖ్యమంత్రి కేసీఆర్ కి, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న మల్లంపల్లి ప్రజల కలను ముఖ్యమంత్రి కేసీఆర్ నెరవేర్చారని మంత్రి అన్నారు. పరిపాలనా సౌలభ్యం కోసం తెలంగాణ నూతన మండలాలను ఏర్పాటు చేస్తూ జీవో నెం.331 జారీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. మల్లంపల్లిలో ఉన్న డిమాండ్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ కి మంత్రి సత్యవతి రాథోడ్ విన్నవించారు. ప్రతిపాదనలతో వెళ్లి సీఎంను ఒప్పించి నూతన మండల ఏర్పాటుకు కృషి చేసి హామీ నిలబెట్టుకున్నారు. ఈ సందర్భంగా మల్లంపల్లి ప్రజలు సీఎం కేసీఆర్ కి మంత్రి సత్యవతి రాథోడ్కి కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా 8వ వార్డులో గణపతి పూజలు



రామన్నపేట, సెప్టెంబర్ 23(తీన్మార్ న్యూస్): రామన్నపేట మేజర్ గ్రామంచాయతీ లోని 8వ వార్డులో ఏర్పాటు చేసిన గణపతి కి పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మండపం దగ్గర పిల్లలు, పెద్దలు పాల్గొని కోలాటాలు, ఆటలు, పాటలతో సందడి చేస్తూ, ఆనందంతో వినాయక నవరాత్రి ఉత్సవాలు జరుపుకున్నారు.పూజ కార్యక్రమలో లవణం కిష్టయ్య, పద్మ, రాము, రాధిక, ఉపేందర్, సౌజన్య, లవణం జానకి ఉపేందర్, రమ, ఉమా, కోమలి, బాలు, సంతు, తాటికొండ సూర్యనారాయణ, కొంపల్లి సత్తయ్య, లవణం లక్ష్మణ్, గొదాసు అంజయ్య, సులోచన, సరళ, నామని అనిత, జయమ్మ, శాంతి, తదితరులు పాల్గొన్నారు.

# వట్టే జానయ్య యాదవ్ పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేయాలి



సూర్యాపేట రూరల్, సెప్టెంబర్ 23(తీన్మార్ న్యూస్): వట్టే జానయ్య యాదవ్ పై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలని బీసీ వైపి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పోడే రామచంద్రయ్య యాదవ్ అన్నారు. పలువురు జాతీయ, రాష్ట్ర నాయకులు శనివారం గాంధీనగర్ లోని జానయ్య యాదవ్ నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల్లో జానయ్య యాదవ్ గొప్ప నాయకుడిగా ఎదిగాడని వారి ఎదుగుదలను చూసి ఓర్వలేని అగ్రకుల నాయకులు ఆయనపై అక్రమ కేసులు పెట్టించారని ఆరోపించారు. ఒక బిసి నాయకుడి పై పెట్టిన అనేక కేసులకు సూర్యాపేటలోనే కాక రాష్ట్రవ్యాప్తంగా మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. బహుజనులను ఎన్నాళ్లు అగ్రకుల నాయకులు అణగదొక్కుతారని ప్రశ్నించారు. సూర్యాపేటలో ప్రజాస్వామ్యం చచ్చిపోయినట్లుగా పోలీసులు ప్రవర్తించడం సరికాదన్నారు. ప్రగతి భవన్ లో సీఎం కేసీఆర్ యాదవులు రాజకీయంగా ఎదగాలని పలుమార్లు ప్రగతిభవన్ లో కోరినప్పటికీ మంత్రులు ఎమ్మెల్యేలు యాదవులను అనుగదొక్కె ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. యాదవులు కాసే గొర్రెలను గ్రామ దేవతలకు బలిస్తే అగ్రకుల నాయకులు యాదవులను రాజకీయంగా బలి తీసుకుంటున్నారని ఆరోపించారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదన్నారు. ఎక్కడ అక్రమాలు చేయలేదని 9 సంవత్సరాలు వెనకేసుకొని తిరిగిన మంత్రి నాడు అక్రమాలు కనిపించలేదా అని ప్రశ్నించారు. అధికారంలోకి రావడానికి నాయకులను వాడుకుంటున్న అగ్రకుల నాయకులు అనంతరం వారి పైన కేసులు పెట్టడం ఆనవాయితీగా మారింది అన్నారు. అందుకోసం తెలుగు రాష్ట్రాల్లో ఒక లీగల్ సెల్లు ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వట్టే జానయ్య కుటుంబానికి ఆయన మద్దతు దారులకు బి.సి.వై.పి. నాయకత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, పాల్గొన్నారు

# ప్రభుత్వం జి పి కార్మికులను మోసం చేసినందుకే మరో పోరాటం

**- అక్టోబర్ 2 నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె**

**- కలెక్టర్ డీపీఓ లకు సమ్మె నోటీసులు**



నల్లగొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23(తీన్మార్ న్యూస్): గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు 44 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసినందుకే మరో పోరాటానికి కార్మికుల సిద్ధమయ్యారని తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ చినపాక లక్ష్మీనారాయణ అన్నారు. సమ్మె నోటీసులు అదనపు జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్, జిల్లా పంచాయతీ ఆఫీస్ ఏవో కు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 34 రోజుల సమ్మె సందర్భంగా వేతనాలు పెంచుతామని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేస్తామని, సమస్యలన్నీ పరిష్కరించడానికి 15 రోజులు టైం కావాలని సమ్మె విరమింప చేసి ఏ సమస్య పరిష్కరించకుండా కార్మికులను మోసం చేసిందని విమర్శించారు. అప్పుడు కూడా జేఏసీ సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నామని సమస్యలు పరిష్కరించకపోతే మళ్లీ సమ్మె చేస్తామని చెప్పామని ఇంతకాలం టైం ఇచ్చిన ప్రభుత్వం లో చలనం లేకుండా ఉండడంతోనే మరో పోరాటానికి కార్మికులు సిద్ధమయ్యారని అన్నారు. కార్మికులు గొంతెమ్మ కోరికలు అడగడం లేదని నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో కనీస వేతనాలు పెంచాలనీ, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, అర్హత కలిగిన వారిని రెగ్యులర్ చేయాలని, 10 లక్షల ప్రమాద బీమా ఇవ్వాలని, బిల్ కలెక్టర్ కారోబార్లకు పంచాయతీ సహాయ కార్యదర్శులుగా నియమించాలని మాత్రమే అడుగుతున్నారు. అన్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం మోసం చేసినందు వల్లే కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 25 26 27 తేదీల్లో కలెక్టరేట్ ధర్నాలు, అక్టోబర్ అక్టోబర్ 1 న చలో హైదరాబాద్ అప్పటికి స్పందించకపోతే అక్టోబర్ 2వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు వెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతపాక వినోద్ కుమార్, సిఐటియు జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ, జేఏసీ జిల్లా నాయకులు పొన్న అంజయ్య, ఇరిగి ఎల్లేష్, కాసర్ల స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య పిల్లల హక్కు

**- ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం**

**- పాల్గొన్న అతహర్**



భువనగిరి టౌన్, సెప్టెంబర్ 23(తీన్మార్ న్యూస్): నాణ్యమైన విద్య పిల్లల హక్కు మరియు విద్యా సామర్థ్యాలు అందించడం ప్రభుత్వ చట్టబద్ధ బాధ్యత అనే అంశం పై భువనగిరి పట్టణం లో జరిగిన ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు అతహర్ పాల్గొన్నారు. ఈ సమావేశం లో అతహర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆర్టికల్ 21 ఏ ప్రకారం పౌరులకు ఉచిత విద్యను అందిచడం ప్రభుత్వాల బాధ్యత అని అన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వాలు విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని వార్షిక బడ్జెట్ లో రాష్ట్ర ప్రభుత్వం కేవలం 6 శాతం బడ్జెట్ విద్యకు కేటాయించడం బాధకరమని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకుంటే ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తారనే ఉద్యేశంతో ప్రభుత్వ విద్యా వ్యవస్థను నాశనం చేసి కార్పొరేట్ విద్యా వ్యవస్థను ప్రొత్సహిస్తున్న ఘనత కూడా ప్రభుత్వాలకే దక్కుతుందని అన్నారు.ప్రతీ ఒక్కరూ విద్యా వ్యవస్థ సంరక్షణ కొరకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వాలువిద్యా వ్యవస్థకు అధిక బడ్జెట్ కేటాయించి, ప్రక్షాలన చేసి బాలలకు నాణ్యమైన, ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేశారు.

# బడి పిల్లలకి అవగాహన సదస్సు





ముదిగొండ, సెప్టెంబర్ 23(తీన్మార్ న్యూస్):కిష్టాపురం, మల్లన్నపాలెం, ముత్తారం గ్రామాల్లో ప్రైమరీ స్కూల్, హై స్కూల్ ,అంగన్వాడి సెంటర్లో ఏఐడి స్వచ్ఛంద సేవా సంస్థ మరియు కైలాష్ సత్యార్థి ఫౌండేషన్, ప్రజ్వల యువజన సంఘం వారు సంయుక్తంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లల సమస్యలపై పనిచేస్తున్నాయి అందులో భాగంగా ముదిగొండ మండలం లో పని చేస్తున్న గ్రామాల్లో మూడు గ్రామాల్లో 18 సంవత్సరాల లోపు ఆడ పిల్లలకు 21 సంవత్సరాల్లోపు మగ పిల్లలకు పెళ్లి చేయరాధని అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమం లో కిష్టాపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాళేశ్వరావు, ఏఐడి ముదిగొండ మండల సిఎంఎస్ చింతమాల పాపయ్య, మూడు గ్రామాల సెక్రెటరీ లు, కిష్టాపురం దామోదర్, ముత్తారం రాంబాబు, మల్లన్న పాలెం రామకృష్ణ, ఏఎన్ఎం, ఫీల్డ్ అసిస్టెంట్ సునీత, అధ్యాపకులు, పిల్లలు, గ్రామస్తులు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టిచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత పోరాట ఫలితంగానే

## మహిళ రిజర్వేషన్ బిల్లు ఆమోదం

**- మహిళలను దేశానికి దిక్సుచి చేసిన ఘనత ఎమ్మెల్సీ కవితకే**

**- మహిళలకు 33% రిజర్వేషన్లు ఓ బిసి, ఎస్సి, ఎస్టి కోటాను ప్రకటింపజేసెందుకు భారత జాగృతి కృషి చేస్తుంది**

**- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చిత్రపటానికి మహిళలతో కలసి పాలాభిషేకం**

**భారత జాగృతి జిల్లా అధ్యక్షులు రంగినేని ఉపేందర్ రావు**

సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 23(తీన్మార్ న్యూస్): భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పోరాట ఫలితంగానే మహిళ 33% రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్లో ఆమోదం పొందిందని భారత జాగృతి జిల్లా అధ్యక్షులు రంగినేని ఉపేందర్ రావు అన్నారు. శనివారం స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్ లో మహిళలతో కలిసి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, జగదీష్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి మాట్లాడారు. 2006లో తెలంగాణ జాగృతిని స్థాపించిన కవిత నాటి నుంచి నేటి వరకు బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తూ మహిళలను ఏకతాటిపైకి తెచ్చిందన్నారు. తెలంగాణ జాగృతి భారత జాగృతిగా రూపాంతరం చెందిన తర్వాత వ్యాప్తంగా ఉన్న మహిళల సమస్యలపై పోరాడిన విషయాన్ని గుర్తు చేశారు. మహిళలకు 33శాతం రిజర్వేషన్ బిల్లు కోసం గత మార్చిలో దేశవ్యాప్తంగా 25 పార్టీలతో కలసి ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా చేసిందన్నారు అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో




అసెంబ్లీలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నాటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డిని డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇటీవల హైదరాబాదులో జరిగిన కాంగ్రెస్ సిడబ్ల్యుసి తీర్మానం సందర్భంగా మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోనియా గాంధీకి విజ్ఞప్తి చేసిందన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు మూలంగా మహిళలకు అన్ని రంగాల్లో అవకాశాలు దక్కడంతో దేశానికి మహిళా దిక్సూచిగా మారుతుందనీ ఈ ఘనత ఎమ్మెల్సీ కవిత దే అన్నారు. ఎమ్మెల్సీ కవిత పోరాటం మూలంగానే పార్లమెంట్లో మహిళా రిజర్వేషన్ 33% బిల్లు ఆమోదం పొందిందని దీన్ని తక్షణమే అమలు చేయాలని భారత జాగృతి డిమాండ్ చేస్తుందన్నారు. అలాగే మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ కోట ప్రకటించేలా భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కృషి చేస్తుందన్నారు. మహిళల కోసం మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం పోరాడి దాన్ని సాధించి నేడు మహిళల కళ్ళల్లో ఆనందం నింపిన కవితకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత జాగృతి జిల్లా కో కన్వీనర్ బి రంజిత్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు నీలా ఉమా, నాయకులు అన్వర్, శారద, సోమ ఉపేందర్, హనుమంతరావు, గజ్జల రవీందర్ లతో పాటు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# పులులు తిరుగుతున్నాయన్న సమాచారంతో గ్రామస్తుల ఆందోళన

దామరచర్ల, సెప్టెంబర్ 23(తీన్మార్ న్యూస్): దామరచర్ల మండల పరిధిలోని వీర్లపాలెం, తాళ్ల వీరప్పగూడెం, ఇరికిగూడెం, వాడపల్లి గ్రామాల సరిహద్దుల నుంచి ప్రవహిస్తున్న కృష్ణా నది చుట్టూ అటవీ ప్రాంతం విస్తరించి ఉన్నది. ఈ ప్రాంతాలలో జింకలు, కుందేల్లు, అడవి పందులు, నక్కలు నిత్యం పాదచారులకు, వాహనదారులకు దర్శనమిస్తూ ఉంటాయి. ఈ క్రమంలో శనివారం మధ్యాహ్నం ఇర్కిగూడెం గ్రామ పరిధిలో గామయ్య అనే రైతు పొలంలో పని చేస్తుండగా జింకల గుంపును తరుముతున్న రెండు పులి పిల్లను చూసినట్టు స్థానికులకు తెలిపాడు వెంటనే గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వాడపల్లి ఎస్సై విజయ్ కుమార్ మరియు ఫారెస్ట్ అధికారులు వెళ్లి ఆ ప్రాంతాన్ని పరిశీలించినట్లు తెలిపారు.



జింకల అడుగుజాడలు ఉన్నట్లు వారు తెలిపారు కానీ పులి అడుగుజాడలు ఏవి వారికి కనిపించలేదని అన్నారు. ఏదేమైనా ఈ వార్త విన్న పరిసర ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

# ఆర్థిక సహాయం చేసిన జైశ్రీరామ్ ఫౌండేషన్



రాజాపేట, సెప్టెంబర్ 23(తీన్మార్ న్యూస్): మండల కేంద్రానికి చెందిన డప్పు కళాకారురాలు డప్పు కళ్యాణి అకస్మాత్తుగా మృతి చెందడంతో కళ్యాణి కుటుంబ సభ్యులకు జైశ్రీరాం ఫౌండేషన్ తరుపున రూ.5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఊట్కూరి అశోక్ గౌడ్, స్థానిక ఎంపిటిసి దాచేపల్లి రాజు, కుమ్మరి లక్ష్మణ్, ఎర్రగోకుల హనుమంతు, కాయితి బాల్ రెడ్డి, సంగెం వేణు, సాధనబోయిన శంకర్, చిగుళ్ల బీరప్ప, కోయ మధు, భూక్య గణేష్ నాయక్, గౌటె రాజు, గద్ద లక్ష్మణ్, సంగెం కుమార్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# డప్పుకళ్యాణి కుటుంబానికి గొంగిడి ఫౌండేషన్ ఆర్థిక సహాయం

రాజాపేట, సెప్టెంబర్ 23(తీన్మార్ న్యూస్): మండల కేంద్రానికి చెందిన డప్పు కళాకారురాలు డప్పు కళ్యాణి అకస్మాత్తుగా మృతి చెందడంతో కళ్యాణి కుటుంబ సభ్యులకు గొంగిడి ఫౌండేషన్ తరుపున రూ.5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సందిల భాస్కర్ గౌడ్, గౌటే లక్ష్మణ్, ఆడెపు శ్రీశైలం, ఎర్ర గోగుల జస్వంత్, రేగు సిద్ధులు, గుర్రం నరసింహులు, కాకల్ల ఉపేందర్, ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# రమన్ మరణం బాధాకరం

**- అంతిమ యాత్రలో పాల్గొన్న సబ్ రిజిస్ట్రార్ తస్లీమా**



ములుగు, సెప్టెంబర్ 23 (తీన్మార్ న్యూస్): రమన్ కుమార్ మరణం బాధాకరమని సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఫౌండేషన్ వ్యవస్థాపకులు, మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రానికి చెందిన పైడిమల్ల రమన్ కుమార్ అనారోగ్యంతో మరణించగా శనివారం మృతుడి పార్థివదేహానికి పూలమాలతో నివాళు లర్పించి, అంతిమ యాత్రలో సబ్ రిజిస్ట్రార్ తస్లీమా పాల్గొని, శోక సముద్రంలో ఉన్న అతడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. రమన్ కుమార్ చిన్న వయస్సులోనే మరణించడం బాధాకరమని, అతడి మరణం ఆ కుటుంబానికి తీరని లోటని తస్లీమా అన్నారు.

# అమ్మ జ్ఞాపకార్థం విద్యార్థులకు భోజనం ప్లేట్లు పంపిణీ

దేవరకద్ర ప్రతినిధి, సెప్టెంబర్ 23(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా మదనాపురం మండలం, నర్సింగాపురం గ్రామ దివంగత సర్పంచ్ కీర్తి శేషులు భాగ్యలక్ష్మమ్మ జయంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం వారి చిన్న కుమారుడు బక్షి రాఘవేందర్ రావు నర్సింగాపురం లోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు భోజనం ప్లేట్ ల పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మండల రైతు బంధు అధ్యక్షుడు హనుమాన్ రావు, ఇంచార్జీ సర్పంచ్ కృష్ణ, గుజ్జుల నాగేష్, తెలుగు కాశన్న, మైరామన్న, శ్రీనివాసులు, ప్రధాన ఉపాధ్యాయరాలు మాణిక్యమ్మ, ఉపాధ్యాయులు వెంకటేష్, పుంటికూర ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



# తాండూరు గణనాథుడు శోభయాత్ర

**- 22 ఏండ్ల నుండి తుంగభద్ర లోని నిమజ్జనం**

**- మిట్టబాస్పల్లిలో ఐదు రోజులుగా పూజలు అందుకున్న గణనాథుడు**

**- మంత్రాలయం వద్ద ప్రత్యేక పూజలు**

**- తదుపరి తుంగభద్రలో నిమజ్జనోత్సవం**

**- గత 22 సంవత్సరాలుగా ఒకే ఒక్కడుగా కార్యక్రమాలు**

**- గోవర్ధన్ గౌడ్, స్వప్న దంపతులకు ప్రశంశాల వర్షం**

తాండూరు, సెప్టెంబర్ 23(తీన్మార్ న్యూస్): వికారాబాద్ జిల్లా, తాండూరు మండలం, మిట్టబాస్ పల్లి గ్రామంలోని భవాని మాత దేవాలయం వద్ద గత ఐదు రోజులుగా పూజలు అందుకున్న ఘన నాథుడికి వేడుకోలు పలికారు ఆ గ్రామ ప్రజలు గ్రామానికి చెందిన ఈడికి గోవర్ధన్ గౌడ్ స్వప్న దంపతులు గత 22 సంవత్సరాలుగా వినాయకుడి వద్ద గల లడ్డును దక్కించుకోవడంతో ఆ కుటుంబంలో ఆనందోత్సవాలు వెల్లి విరిసాయి. ప్రతి ఏటా వినాయకుడి లడ్డును దక్కించుకోవడమే కాకుండా విగ్రహ ప్రతిష్టాపన మొదలుకొని నిమజ్జనోత్సవం వరకు యువకులకు అక్కడ ఏర్పాటు చేసిన అన్ని విధాల ఖర్చులు చేయటం వంటివి గోవర్ధన్ గౌడ్ కుటుంబ సభ్యులు





భరిస్తున్నారని గ్రామస్తులు చెప్తున్నారు. దీంతో శుక్రవారం రోజు మంత్రాలయంలోని తుంగభద్ర నదికి వినాయక నిమర్జనం కోసం తరలిన శోభయాత్రకు ముందు ఆ గ్రామ సర్పంచ్ నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జగదీష్ లు గోవర్ధన్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇట్టి శోభయాత్రకు గ్రామానికి చెందిన దస్తయ్య గౌడ్, కె బస్వరాజ్, సాకలి వెంకటేష్, తో పాటు పలువురు యువకులు ఈ యాత్రలో పాల్గొంటారని వెల్లడించారు.

# మహిళా బిల్లు ఆమోదం పట్ల హర్షం

**- బిజెపి రాష్ట్ర నాయకులు పల్లెపాటి సత్యనారాయణ**



ఆలేరు, సెప్టెంబర్ 23(తీన్మార్ న్యూస్): మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రవేశపెట్టి ఆమోదించడం పట్ల, మాజీ ఎంపీపీ యాదగిరిగుట్ట, ఆలేరు నియోజకవర్గము, బిజెపి రాష్ట్ర నాయకులు పల్లె పాటి సత్యనారాయణ ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న అనేక సాహసోపేతమైన బిల్లులు మోడీ నాయకత్వంలో ప్రవేశపెట్టి ఆమోదించడం మోడీ పనితీరుకు నిదర్శనమని అన్నారు. మహిళలకు ఎంతో ఉపయోగపడే బిల్లు ప్రవేశపెట్టినందుకు ప్రధాని నరేంద్ర మోడీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ బిల్లు ఆమోదానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర ఆలయంలో పూజలు



రాజాపేట, సెప్టెంబర్ 23(తీన్మార్ న్యూస్): మండల కేంద్రానికి సమీపంలోని రేణిగుంట శివారులో నూతనంగా తిరుమల తిరుపతి తరహాలో నిర్మించిన సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర ఆలయం శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి భావం ఉట్టిపడేలా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెయిన్బో డెవలపర్స్ ప్రతినిధి ఎల్లారెడ్డి, సర్పంచ్ల ఫోరం మండలాధ్యక్షుడు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్తలు పుల్లూరు శ్రీనివాస్, నంగునూరు రాజు, బిజిగం శ్రీనివాస్, సాయి సెట్ గంగిశెట్టి రాజు, బెజుగం శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

# ఇండియన్ ప్రజా కాంగ్రెస్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులుగా యోబు

రాజాపేట,సెప్టెంబర్ 23(తీన్మార్ న్యూస్):రాజాపేటకు చెందిన కొత్తకొండ వెంకటేశం యోబును ఇండియన్ ప్రజాకాంగ్రెస్ పార్టీవర్కింగ్ ప్రెసిడెంట్గా ఆ పార్టీ ఇండియన్ ప్రజా కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి భీమనపల్లి విఠోబా ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యోబును సన్మానించి అభినందించారు. శనివారం ఆయనవిలేకరులతో మాట్లాడుతూ తనకు ఇచ్చిన పదవికి పూర్తి న్యాయంచేసి ప్రజల సమస్యల కోసం పరిష్కారం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ, రాష్ట్ర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# స్త్రీనిధి రుణాల్లో చేతివాటం..



ఆదిలాబాద్: మహిళలకు ఆర్థిక పరిపుష్టిని కల్పించేందుకు ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలను ఏర్పాటుచేసి ప్రోత్సహిస్తోంది. తక్కువ వడ్డీకి రుణాలను అందిస్తోంది. ఇందుకోసం ప్రత్యేకంగా స్త్రీనిధిని ఏర్పాటు చేశారు. సంఘ సభ్యుల్లో చాలామంది నిరక్షరాస్యులు, బీడీ కార్మికులు కావడంతో.. క్షేత్రస్థాయిలో కొందరు సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంఘాలు, పథక అధికారులకు మధ్య వారధిగా రిసోర్స్‌పర్సన్లు (ఆర్పీలు) వ్యవహరిస్తుంటారు. సంఘ సభ్యులతో ప్రతినెలా సమావేశాలు నిర్వహించడం, తీసుకున్న రుణాలు, చెల్లింపులు తదితర అంశాలపై చర్చించడం వీరి ముఖ్య విధి. కానీ కొందరు ఆర్పీలు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. సమావేశాలకు హాజరుకావడం లేదు. రసీదుల చెల్లింపు చాలావరకు కనిపించడం లేదు. సభ్యులు చెల్లించిన కిస్తీలను సకాలంలో బ్యాంకులకు చెల్లించకుండా తమ అవసరాలకు వాడుకుంటున్నారు. బ్యాంకు నుంచి రుణం పొందాలన్నా ఎంతోకొంత చెల్లించక తప్పదనే పరిస్థితిని కల్పించారు. దీంతో చాలామంది సభ్యులు స్త్రీనిధి రుణాలపై పెద్దగా ఆసక్తిని చూపడం లేదని తెలుస్తోంది. కొద్దిరోజుల కిందట నిర్మల్ పట్టణంలోని ఓ బ్యాంకు పరిధిలో స్వయం సహాయక సంఘాల కోసం రూ.30 లక్షలకు పైగా రుణాలు మంజూరుచేశారు. అయితే సభ్యులు తిరిగి చెల్లించినా బ్యాంకులో జమకాలేదు. బ్యాంకు సిబ్బంది విచారణ జరిపితే ఆర్పీలే తమ అవసరాలకు వాడుకున్నారనే విషయం బయటపడింది. దీంతో పథక అధికారులను సంప్రదించారు. ఎవరెవరికి మంజూరుచేశారు, ఎంత మొత్తం ఇచ్చారనే వివరాలను ఆరా తీశారు. సంబంధిత ఆర్పీలపై ఒత్తిడి పెంచడంతో.. కొంత గడువు తీసుకొని దాదాపు మెజార్టీ స్థాయి డబ్బులు బ్యాంకుకు చెల్లించినట్లు సమాచారం. ఈ విషయం బయటకు పొక్కకుండా జాగ్రత్త పడ్డారని తెలుస్తోంది. స్త్రీనిధి రుణం తీసుకునే సంఘాలు ముందుగా తీర్మానం చేసి అందరూ సంతకాలు చేయాలి. వీటి సాయంతో సంఘ అధ్యక్షురాలు, ఆర్పీ రుణం కోసం బ్యాంకు సిబ్బందిని సంప్రదిస్తారు. అన్నింటినీ నిర్ధారణ చేసుకున్నాక.. అది మంజూరవుతుంది. దీన్ని సంఘం మొత్తం వినియోగించుకుంటారు. తిరిగి ప్రతినెలా క్రమం తప్పకుండా చెల్లించాల్సిన బాధ్యత సభ్యులందరిదీ. అయితే సభ్యులకు తెలియకుండా, వారి సంతకాలు, వేలిముద్రలు దుర్వినియోగం చేస్తూ రుణాలను పక్కదారి పట్టిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. నిర్మల్ పట్టణం

నాయిడివాడ ప్రాంతానికి చెందిన ఓ మహిళ స్వయం సహాయక సంఘ సభ్యురాలు. సోలార్ విద్యుత్తును ప్రోత్సహించేందుకు సంఘ సభ్యులకు రూ.లక్ష రుణం మంజూరు చేస్తున్నారు. దీంతో ఈమె కూడా రుణం కోసం సంబంధిత అధికారులను సంప్రదించారు. ఆమె పేరిట రూ.లక్ష రుణం ఇదివరకే తీసుకున్నారని, కొత్తగా మంజూరుకాదని చెప్పడంతో.. అవాక్కయ్యారు. తనకు తెలియకుండా, తన పేరిట రుణం ఎలా మంజూరైందో తెలియక బిక్కమొహం వేశారు.

## పరీక్షలతో సరి..

## శస్త్ర చికిత్సల మాటేదీ

నారాయణపేట :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి రెండో విడత కంటివెలుగు కార్యక్రమం జిల్లాలో మొక్కుబడిగా సాగుతోంది. పట్టణాలు, గ్రామాల్లో ఏర్పాటు చేసిన శిబిరాల్లో కేవలం కంటి పరీక్షలు చేయడం తప్ప శస్త్ర చికిత్సల మాటే లేకపోవడంతో దృష్టిలోపం ఉన్నవారు నిరుత్సాహానికి గురవుతున్నారు. అవసరం ఉన్న అందరికీ కళ్లద్దాలు కూడా అందించడం లేదని విమర్శిస్తున్నారు. కేవలం పరీక్షలు చేయడానికే ప్రత్యేక శిబిరాలు ఎందుకంటూ పెదవి విరిస్తున్నారు.

జిల్లాలో ఈ ఏడాది జనవరి 18న కంటివెలుగు కార్యక్రమం ప్రారంభించారు. మొత్తం 24 శిబిరాలు ఏర్పాటు చేసి కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ సెలవు దినాలు, శని, ఆదివారాలు మినహా అన్ని పని దినాల్లో కంటి వెలుగు కార్యక్రమం కొనసాగిస్తున్నారు. దగ్గరి చూపు సమస్య ఉన్నవారికి వెంటనే అద్దాలు పంపిణీ చేస్తున్నారు.

# రూ.87 కోట్ల ఆస్తిని రూ.11 కోట్లకే కొట్టేశారు?

## - వైకాపా ఎమ్మెల్యే తీరుపై విమర్శలు- సామాజిక మాధ్యమాల్లో ప్రచారం- అన్యాయం జరిగిందన్న ఆవేదనతో కళాశాల ఛైర్మన్ ఆత్మహత్య!

నరసరావుపేట :పల్నాడు జిల్లా వైకాపా వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు.. విజయవాడ కెనరా బ్యాంకు ఏజీఎం విజయరామ రాజుతో కుమ్మక్కై నాదెండ్ల మండలం సాతులూరులోని అమరా ఇంజినీరింగ్ కళాశాల భవనాలను చౌకగా దక్కించుకున్నారంటూ సామాజిక మాధ్యమాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. బ్యాంకు అధికారులు అన్యాయం చేశారని ఆరోపిస్తూ కళాశాల ఛైర్మన్ అమరా వెంకటేశ్వరరావు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించి, మంగళవారం మృతి చెందడంతో ఈ ఉదంతం కలకలం సృష్టిస్తోంది. రూ. 87 కోట్ల విలువైన ఆయన ఆస్తిని వేలంలో బిడ్డర్లను భయపెట్టి రూ. 11 కోట్లకే సొంతం చేసుకున్నారని, మృతుని కుటుంబ సభ్యులతో వైకాపా నేతలు బేరసారాలు సాగిస్తున్నారని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ కళాశాల భవనాలను ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు దక్కించుకున్నట్లు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని తిరుమల ఇంజినీరింగ్ కళాశాల కార్యదర్శి రావెల సత్యనారాయణ తెలిపారు. తాము జనవరి 16న వేలంలో వెంకటరమణ ఛారిటబుల్ ట్రస్టు తరఫున పాల్గొన్నామని, బ్రహ్మనాయుడుతో పాటు దండా బ్రహ్మనందం, బత్తిన నాగేశ్వరరావు, డాక్టర్ నలబోతు వెంకట్రావు అందులో భాగస్వాములని చెప్పారు. కొన్నేళ్లుగా అమరా కళాశాల భవనాలను కెనరా బ్యాంకు అధికారులు వేలం వేస్తున్నా ఎవరూ ముందుకు రాలేదని తెలిపారు. కళాశాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తాము వేలంలో పాల్గొన్నామని వివరించారు. రూ. 11.06 కోట్లకు రూ. 20 వేలు కలిపి బిడ్డు వేశామన్నారు. అయితే రూ. 87 కోట్ల విలువైన




ఆస్తిని తక్కువకే దక్కించుకున్నామనే ప్రచారం నిజం కాదని చెప్పారు. ఇప్పటికైనా వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులు కోరితే తాము విరమించుకునేందుకు సిద్ధమని చెప్పారు. వేలం సందర్భంగా కోర్టులో కేసులు వేసిన వెంకటేశ్వరరావు తమను సంప్రదించినా విరమించుకునేవారమని పేర్కొన్నారు. వెంకటేశ్వరరావు ఆత్మహత్యకు పాల్పడటం తమను కలిచివేసిందని తెలిపారు. అమరా ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ అమరా వెంకటేశ్వరరావు మృతికి వైకాపా నేతలే కారణమంటూ తెదేపా నేతలు చేస్తున్న విమర్శలు అర్ధరహితమని, వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని నరసరావుపేట వైకాపా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మంగళవారం రాత్రి విలేకరులతో అన్నారు. బ్యాంకు అధికారులు తమకు అన్యాయం చేశారని వెంకటేశ్వరరావు భార్య చెప్పినా ఇంకా తెదేపా నేతలు తమపై ఆరోపిస్తున్నారని ఆరోపించారు.

# దర్జాగా.. ఆలయ భూమి కబ్జా?

ధర్మవరం:రూ.కోట్లు విలువ చేసే ప్రభుత్వ దేవాదాయశాఖ భూమి కబ్జాకు గురవుతున్నా.. సంబంధిత శాఖాధికారులు చోద్యం చూస్తున్నారు. ఇదేమని ప్రశ్నించిన రెవెన్యూ అధికారులపై అక్రమార్కులు దౌర్జన్యానికి దిగుతున్నారు. తాడిమర్రి మండల పరిధిలోని కునుకుంట్ల గ్రామంలో పలు ఆలయాలకు సంబంధించి సుమారుగా యాభై ఎకరాలకు పైగానే దేవాదాయశాఖ భూములున్నాయి. వీటిలో భాగంగా శ్రీనీలకంఠేశ్వర స్వామి ఆలయానికి సర్వే నెంబరు 457లో 8 ఎకరాల 49 సెంట్ల భూమి ఉంది. గ్రామానికి చెందిన కొంతమంది రెండ్రోజులుగా ఇతర ప్రాంతాల నుంచి ట్రాక్టర్లు ఏర్పాటు చేసి ఈ పొలాల్లోకి మట్టి తోలుతున్నారు. ఈ భూమి పక్కనే వారి సొంత భూములు ఉండటంతో వాటిలో కలుపుకొనేందుకు చదును చేసుకుంటున్నారు. 1933కు ముందు నార్పల మండలం గంగనపల్లి గ్రామానికి చెందిన చిన్న రంగప్ప, పెద్ద రంగప్ప కుటుంబీకులు ఆలయానికి 8.49 ఎకరాల భూమిని తమ సొంత ఖర్చుతో కొనుగోలు చేసి స్వామివారి పేరిట రాసిచ్చారు. ఈ భూముల నుంచే వచ్చే ఆదాయంతో స్వామికి ధూపదీప నైవేద్యాలు ఏర్పాటు చేయాలని దాతలు భావించారు. కానీ, దేవుళ్ల భూములకే అక్రమార్కులు ఎసరు పెడుతున్నారు. శ్రీనీలకంఠేశ్వర స్వామి భూములు గ్రామానికి సమీపంలో ఉన్నాయి. ఈ గ్రామంలో భూగర్భ జలాలు మెండుగా ఉంటాయి. దీంతో ఎక్కువమంది రైతులు చీనీ పంటలే సాగు చేస్తుంటారు. అందువల్ల ఈ గ్రామంలో భూముల ధరలు రూ.లక్షల్లో పలుకుతాయి. గ్రామానికి దగ్గర్లో ఉంటే ఎకరా భూమి రూ.30 లక్షలకు పైగానే అమ్ముడవుతోంది. అంటే నీలకంఠేశ్వరస్వామి ఆలయ భూములు రూ.3 కోట్లకు పైగానే ధర పలుకుతాయి. రూ.కోట్లు విలువ చేసే భూములు కబ్జాకు గురౌతున్నా సంబంధితశాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఎండోమెంట్ శాఖాధికారులు దేవాదాయశాఖ భూముల నిర్వహణను పట్టించుకోకపోవడంతో ఇలా కబ్జాలకు గురౌతున్నాయని, కనీసం



భూములున్నాయనే విషమైన తెలుసా అని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. దేవదాయశాఖ భూమిని ఆక్రమించుకుంటున్నారని గ్రామస్థులు రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో సోమవారం గ్రామ వీఆర్వోతో సహా నలుగురు సిబ్బంది అక్కడికి వెళ్లారు. ప్రభుత్వ స్థలంలో అనుమతులు లేకుండా ఎటువంటి వ్యవసాయ పనులు చేపట్టకూడదని తెలిపారు. దీంతో వారు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. 'మీ దగ్గర ఏవైనా రికార్డులుంటే చూపించాలని, లేకుంటే మమ్మల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారని మీపై కేసులు పెడతాం' అని హెచ్చరించారు. ఈ సంఘటనకు వారు భయపడి అక్కడి నుంచి వెనక్కు వచ్చేశారు. లింగారెడ్డి అనే అధికార పార్టీ నాయకుడు (గ్రామ సర్పంచి భర్త) భూమి ఆక్రమణపై తహసీల్దార్‌కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కష్టాలు తీర్చాలని దేవున్ని వేడుకుంటాం. అదే దేవుడికే కష్టాలు వస్తే ఎవరితో చెప్పుకోవాలో తెలియని పరిస్థితి ఉందని వాపోయారు. స్వామి మాన్యాలు అన్యాక్రాంతం కాకుండా చూడాలని కోరారు. దేవాదాయ, ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటే కఠిన చర్యలు తీసుకుంటాం. కునుకుంట్ల గ్రామంలో దేవాదాయశాఖ భూమి ఆక్రమణపై గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. దీనిపై వెంటనే విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటాం.

# వీఆర్వోలకు తగ్గిన బాధ్యతలు!




అమరావతి: గ్రామ రెవెన్యూ అధికారులకు బాధ్యతలు తగ్గిస్తూ రెవెన్యూ శాఖ ఉత్తర్వులు జారీ చేయడాన్ని గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం స్వాగతించింది. ఈ మేరకు ఓ ప్రకటన జారీ చేసింది. ఇప్పటివరకు గ్రామ రెవెన్యూ అధికారులు సుమారు 50 రకాల విధులు నిర్వహించాలన్న నిబంధనలు ఉన్నాయి. కొత్తగా గ్రామ/వార్డు సచివాలయాలు వచ్చిన అనంతరం 2019లో వార్డు రెవెన్యూ సెక్రటరీకి ఓటర్ల జాబితా తయారీ, ఎన్నికల విధులతో కలిపి సుమారు 44 రకాల బాధ్యతలు అప్పగించారు. అలాగే విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ (గ్రేడ్-1, గ్రేడ్-2)కు కేటాయించిన జాబ్‌ఛార్టులో ఎన్నికల విధులతో పాటు 32 రకాల బాధ్యతలు కేటాయించారు. 2007లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో ప్రకారం గ్రామ రెవెన్యూ అధికారుల విధులు సుమారు 50 వరకు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇందుకు సంబంధించిన జీఓలు సవరిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. గ్రామ/వార్డు సచివాలయాల్లో పనిచేసే గ్రామ రెవెన్యూ అధికారులు, వార్డు రెవెన్యూ సెక్రటరీలకు 13 రకాల విధులతో ఉమ్మడి జాబ్ ఛార్టును ఖరారు చేస్తూ రెవెన్యూ శాఖ సోమవారం జారీ చేసిన ఉత్తర్వుల్లో ఎన్నికల విధులు, ఓటర్ల జాబితా తయారీ, విపత్తులు (అగ్నిప్రమాదాలు, తుపాను), మ్యుటేషన్లు, రీ-సర్వే, రెసిడెన్సీ, స్థానిక సర్టిఫికెట్ల జారీ, స్పందన కార్యక్రమాలకు యథావిధిగా హాజరుకావాల్సి ఉంది. పూర్వ ఉత్తర్వులతో పోలిస్తే విధుల నిర్వహణలో ముఖ్యంగా అంటువ్యాధుల నివారణ చర్యలు, వివాహాల తప్పనిసరి నమోదు, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాల వారీగా జాబితాల రూపకల్పన, పోలీసు విధులు, ఉపాధి హామీ పథకం, ఇతర వాటిల్లో వెసులుబాటు లభించింది. జాబ్‌ఛార్టులో పేర్కొన్న విధులకు హాజరయ్యేందుకు ఇవ్వాలని వీఆర్వో, వార్డు రెవెన్యూ సెక్రటరీలకు రెవెన్యూ శాఖ స్పష్టం చేసింది. జాబ్‌ఛార్టులో పేర్కొన్న నిబంధనలు జిల్లాల నుంచి మండలాల వరకు అమలు జరిగేలా స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని రెవెన్యూ గ్రామ అధికారుల సంఘం అధ్యక్షుడు రవీంద్రరాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.


# దుర్గంలో రెచ్చిపోతున్న మట్టి మాఫియా?




రాయదుర్గం:పట్టణంలో మట్టి మాఫియా రెచ్చిపోతోంది. కొండలు, గుట్టలను తవ్వి మట్టి తరలిస్తూ రూ.లక్షలు ఆర్జిస్తోంది. నిత్యం పదుల ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నప్పటికీ అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ ఫలితం లేకపోవడంతో అక్రమార్కులకు అధికారుల అండదండలు మెండుగా ఉన్నాయనే సందేహాలు వస్తున్నాయి. అధికారుల కళ్లముందే మట్టి తరలిస్తున్నా ఎక్కడి నుంచి, ఎందుకు, ఎవరు తరలిస్తున్నారనే విచారణ సైతం చేయడం లేదు. పట్టణంలోని బీటీపీ లేఅవుట్ జగనన్న కాలనీ కింది భాగంలో కొండకు ఆనుకొని మట్టిని తరలిస్తున్నారు. వారం రోజులుగా ఈ తతంగం నడుస్తున్నప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదు. నిత్యం రెండు మూడు పొక్లెయిన్లతో పదుల సంఖ్యలో ట్రాక్టర్లలో వరుసగా మట్టిని తరలిస్తున్నారు. బీటీపీ లేఅవుట్ ఇందిరమ్మ కాలనీలో సిరిగేదొడ్డికి వెళ్లే దారితో పాటు బీటీపీ రోడ్డు కింది వైపున ఉన్న జగనన్న కాలనీ కింది భాగంలో ఉన్న కొండను రాత్రి పగలు అనే తేడా లేకుండా నిత్యం తవ్వేస్తున్నారు. నిత్యం పదుల సంఖ్యలో వెళ్లేందుకు వీలుగా దారి ఏర్పాటు చేసుకుని ఎవరూ రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మట్టి తవ్వాక ఏర్పడ్డ గుంతల్లోకి పెద్ద పెద్ద బండరాళ్లను పొర్లించి కనపడకుండా ముళ్ల కంపలు వేసేస్తున్నారు. దీంతో పాటు చుట్టుపక్కల ఎవరూ రాకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకుంటున్నారు. కొద్ది మంది అధికార పార్టీకు చెందిన నాయకులు మట్టి తరలింపునకు సహకరిస్తున్నారు. అడ్డుకోవాల్సిన అధికారులు అధికార పార్టీ నాయకుల చేతిలో కీలు బొమ్మలుగా మారారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మట్టి తరలింపును అడ్డుకునేందుకు వెళ్లగా తనకు సంబంధించిన భూమిలో మట్టి అమ్ముకుంటున్నానని అధికారులతో వాదనకు దిగుతున్నాడు. బుధవారం ఉదయం అతడి పొలాన్ని, ఆరు ఎకరాల విస్తీర్ణం ఉన్న కొండ ప్రాంతాన్ని సర్వే చేసి సరిహద్దులు ఏర్పాటు చేసి, కొండను పరిరక్షించేందుకు చర్యలు తీసుకుంటాం.

# ఇరాన్ క్షిపణి స్థావరంపై మొస్సాద్ సీక్రెట్ ఆపరేషన్..!

ఇరాన్ లో ఇస్ఫహాన్ నగరంలో అత్యంత రహస్యంగా నిర్వహిస్తున్న ఓ ఆయుధ కర్మాగార భవనంపై గతవారం ఓ భారీ పేలుడు చోటు చేసుకొంది. అదే రోజు కొన్ని గంటల వ్యవధిలోనే అజర్బైహార్‌లోని చమురు కేంద్రంలో భారీ మంటలు చెలరేగాయి. ఈ దాడులు ఎలా జరిగాయి..? ఎవరు చేశారు..? అక్కడేం ఉందనే విషయాలు వెంటనే ఇరాన్ బాహ్య ప్రపంచానికి వెల్లడించలేదు. ఇస్ఫహాన్‌లో దాడికి మూడు డ్రోన్లు వస్తే.. రెండింటిని కూల్చివేశామని మాత్రమే వెల్లడించింది. అమెరికాలోని పత్రికలు మాత్రం ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొస్సాద్ సైలెంట్‌గా ఈ దాడిని నిర్వహించిందని కథనాలు వెలువరించాయి. మొస్సాద్ మాత్రం ఎప్పటిలానే మౌనం వహించింది. ఈ ఘటన జరిగిన కొన్ని రోజుల తర్వాత ఇజ్రాయెలే( ఈ దాడికి పాల్పడిందంటూ ఇరాన్ గగ్గోలు పెట్టడం మొదలుపెట్టింది. ఆ దేశ అధికారిక వార్తా సంస్థ ఐఎస్ఎన్ఏ ఈ మేరకు ప్రకటించింది. తమ ప్రాథమిక దర్యాప్తులో ఈ దాడి ఇజ్రాయెల్ పనే అని తేలిందని ఇరాన్ ఐరాస దూత అమిర్ సయీద్ ఇర్వానీ పేర్కొంటూ.. ఐరాస చీఫ్‌కు లేఖ రాశారు. దేశభద్రతను కాపాడుకొనే హక్కు తమకు ఉందని.. ఇజ్రాయెల్ చేసే తప్పులకు అవసరమైన చోట తగినట్లు ప్రతిస్పందిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. ఈ ఘటనలతో పశ్చిమాసియా నివురుగప్పిన నిప్పులా మారింది. ఇస్ఫహాన్‌లో రెండు క్షిపణి అభివృద్ధి కేంద్రాలు ఉన్నాయి. వీటితోపాటు మరో రెండు క్షిపణి సాంకేతికతకు సంబంధించిన సంస్థలు కూడా ఇక్కడి నుంచి పనిచేస్తున్నాయని లండన్‌లోని ఇంటర్నేషనల్



ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్ట్రాటజిక్ స్టడీస్ పేర్కొంది. ఈ నగరంలో మరో నాలుగు అణు ప్రయోగశాలలు కూడా నిర్వహిస్తున్నారు. తాజాగా దాడి జరిగిన ప్రదేశం ఇరాన్ హైపర్‌సోనిక్ క్షిపణి అభివృద్ధి కేంద్రం కావొచ్చని మొస్సాద్ మాజీ చీఫ్ డానీ యాటమ్ ఇజ్రాయెల్ ఆర్మీ రేడియోలో సోమవారం పేర్కొన్నారు. ఇరాన్ వద్ద దాదాపు 3,000 బాలిస్టిక్ క్షిపణులు ఉన్నాయని.. వీటిల్లో కొన్ని టెల్ అవీవ్‌ను కూడా చేరుకోగలవని ఆయన తెలిపారు. ఇరాన్ అణ్వాయుధాలు ప్రయోగించకుండా అడ్డుకోవడమే ఇజ్రాయెల్ తొలి ప్రాధాన్యం. ఇజ్రాయెల్ రెండు పనులు చేయాలి. ఇరాన అణ్వాయుధాల తయారీని ఆపడం.. వాటిని ప్రయోగించే వ్యవస్థలు ఆ దేశానికి దక్కకుండా చేయడమని ఇంటర్నేషనల్ క్రైసిస్ గ్రూప్‌లోని డైరెక్టర్ అలీవేజ్ వివరించారు. దీనికి తోడు ఇరాన్ అభివృద్ధి చేసిన పలు రకాల ఆయుధాలను సిరియా, లెబనాన్, పాలస్తీనాకు సరఫరా చేయడం తలనొప్పిగా మారింది.

# కాగితాల్లోనే పారిశుద్ధ్య పరికరాలు

అనంతపురం,: చీపురు పుల్ల, సబ్బు బిల్ల కాదేదీ అవినీతికి అనర్హం అని అనంత నగరపాలక సంస్థ అధికారులు నిరూపిస్తున్నారు. కొందరు సిబ్బంది ప్రతి పనిలో సొంత లాభం చూసుకుంటున్నారు. పారిశుద్ధ్య కార్మికుల కోసం కొనుగోలు చేసిన పరికరాల్లో భారీగా అవినీతి జరిగినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. కార్మికుల కోసం ఎన్ని పరికరాలు కోలుగోలు చేశారు? ఎంతమందికి సరఫరా చేశారనే అంశాలపై నగరపాలక సంస్థ అధికారుల వద్ద సరైన లెక్కలు లేవు. తమకు పరికరాలు ఇవ్వాలంటూ కార్మికులు ఇప్పటికే పలుమార్లు నిరసన కార్యక్రమాలు చేపట్టినా అధికారుల్లో చలనం లేదు. నగరపాలక సంస్థ సంవత్సరం కిందట చీపుర్లు కొనుగోలు చేసింది. కమీషన్లకు కక్కుర్తి పడిన అధికారులు నాసిరకం చీపుర్లు కొన్నారు. దీంతో కార్మికులు వాటిని తీసుకోవడానికి నిరాకరించారు. ఫలితంగా అవి ఓ గదిలో బూజు పట్టి, పుచ్చిపోతున్నాయి. ఇచ్చిన కొద్ది రోజులకే చీపుర్లు విరిగిపోతుండటంతో సొంత డబ్బులు పెట్టి కొత్తవి కొంటున్నారు. గంపలు కూడా నాణ్యత లేకపోవడంతో వాటినీ తీసుకోవడానికి ససేమీరా అంటున్నారు. నగరంలో పారిశుద్ధ్యం మెరుగ్గా ఉండాలంటే తగిన సంఖ్యలో కార్మికులతో పాటు వారికి అవసరమైన పరికరాలు కూడా అందుబాటులో ఉండాలి. నిబంధనల



మేరకు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేసే కార్మికులకు చీపుర్లు, పారలు, బ్లీచింగ్, ఫినాయిల్, గమ్‌బూట్లు, కొబ్బరినూనె, ఏకరూప దుస్తులు, సబ్బులు సరఫరా చేయాలి. వీటిని కొనుగోలు చేయడానికి ఏటా బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తారు. ఏయే వస్తువు ఏ ప్రమాణంలో ఉండాలనే దానిపై స్పష్టమైన నిబంధనలు ఉన్నాయి. అయితే కమీషన్లకు అలవాటు పడిన అధికారులు వాటిని తుంగలో తొక్కుతున్నారు. సరఫరాదారులతో వాటాలు మాట్లాడుకుని వస్తువుల నాణ్యతను డ్రైనేజీలో కలిపేస్తున్నారు. అవినీతిపై వివరణ అడిగితే మాటదాటేస్తున్నారు.

# మూల్యాంకనం లోపాల మయం!

## విశ్వవిద్యాలయాల్లో గాడి తప్పుతున్న ప్రక్రియ..?




అమరావతి: విశ్వవిద్యాలయాల్లో జవాబుపత్రాల మూల్యాంకనం గాడి తప్పుతోంది. పరీక్షల నిర్వహణ, కేంద్రాల కేటాయింపు, మూల్యాంకనంపై వర్సిటీలకు ఏకీకృత విధానం లేదు. ఇటీవల కాగ్ నివేదిక సైతం మూల్యాంకనంలో లోపాలను ఎత్తి చూపింది. పునర్ మూల్యాంకనం కూడా పక్కాగా ఉండటం లేదు. మొదట పరీక్షల్లో తప్పి.. పునర్ మూల్యాంకనంతో ఉత్తీర్ణులవుతున్న వారి సంఖ్య ఏకంగా 40% నుంచి 50% వరకు ఉంటోంది. పైగా 20 ఏళ్ల నాటి పట్టాలు, మార్కులు దిద్దిన మెమోలూ కొన్ని చోట్ల వెలుగుచూస్తుండటం గమనార్హం. ఇలాంటి ఘటనలతో విశ్వవిద్యాలయాల ప్రతిష్ఠ మసకబారుతోంది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో బీఈడీలో 52 మంది పునర్ మూల్యాంకనానికి దరఖాస్తు చేస్తే 30 మంది మార్కుల్లో మార్పు చోటుచేసుకుంది. పీజీలో ఒక కోర్సుకు 80 మంది దరఖాస్తు చేసుకుంటే 52 మందికి మార్కులు పెరిగాయి. మార్కుల్లో మార్పు 50 శాతానికి మించి ఉండడం ఆందోళనకరం. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో గతంలో ఫెయిలైన విద్యార్థికి కంప్యూటర్‌లో మార్కులు దిద్ది ఉత్తీర్ణులైనట్లు పరీక్షల విభాగం మెమో జారీ చేసింది. సదరు విద్యార్థి పట్టా తీసుకునే క్రమంలో వర్సిటీ అధికారులు ఈ తప్పిదాన్ని గుర్తించారు. దీనిపై న్యాయ వివాదం నడుస్తోంది. ఇలాంటి ఘటనే శ్రీ వేంకటేశ్వర వర్సిటీలోనూ వెలుగు చూసింది. ఇటీవల జేఎన్‌టీయూ, అనంతపురంలో కొన్ని ఖాళీ పట్టాలు కనిపించకుండా పోయాయి. ఆ తర్వాత అవి దొరికినట్లు ప్రచారం చేశారు. దీనిపై ఎలాంటి విచారణ చేపట్టకపోవడంపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. ఆంధ్ర, ఆది కవి నన్నయ విశ్వవిద్యాలయాల్లో జవాబుపత్రాల మూల్యాంకనం బాగోలేదని కాగ్ హెచ్చరించింది. 2014-19 కాలంలో ఎస్వీయూలో యూజీ కోర్సుల్లో పునర్ మూల్యాంకనానికి 8 వేల మంది దరఖాస్తు చేయగా.. వీరిలో 6 వేల మంది ఉత్తీర్ణులయ్యారు. అప్పట్లో యూజీ సెమిస్టర్-1 పరీక్షల్లో 7 పేపర్లు, సెమిస్టర్-6లో 9 పేపర్లలో ముగ్గురు విద్యార్థులకు 'సున్నా' మార్కులు రాగా.. ఆ తర్వాత ఉత్తీర్ణులైనట్లు ప్రకటించారు. మూల్యాంకనం, పునర్ మూల్యాంకనంపై కాగ్ విశ్వాసం లేదని పేర్కొందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

# పనులు పూర్తయినా నిధుల విడుదలేదీ?

బాపట్ల జిల్లా: రాష్ట్ర ప్రభుత్వం గడప గడపకూ ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సచివాలయాల పరిధిలో అభివృద్ధి పనుల కోసం రూ.20 లక్షల చొప్పున నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమం ద్వారా చేపట్టే పనుల బిల్లులు ఏమాత్రం జాప్యం లేకుండా మంజూరు చేస్తామని సాక్షాత్తూ సిఎం జగన్ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జుల సమావేశంలో హామీ ఇచ్చారు. సిఎఫ్ఎమ్ఎస్‌తో సంబం ధం లేకుండా పాత పద్ధతిలో బిల్లుల చెల్లింపులు జరుపుతా మన్నారు. అయితే ఈ నిధులు పొందేందుకు ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులు తమ నియోజకవర్గాల్లో గడప గడపకూ తిరగాల్సి ఉంటుందని చెప్పారు. అలా సచివాలయాల పరిధిలో ఉన్న మొత్తం ఇళ్ల సందర్శన పూర్తయ్యాక అక్కడ అభివృద్ధి పనులు చేపట్టేలా, అనుమతులు వచ్చేలా ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానం జోడించింది. దీంతో ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులు చెమటోడ్చి గడప గడపకూ తిరుగుతున్నారు. ఈ నిధులతో చేపట్టే రూ.5 లక్షల లోపు పనులను టెండర్లు వేయడం కాకుండా నామినేషన్ పద్ధతిలో చేపట్టే అవకాశం ఉండడంతో స్థానిక నేతలు, తమ అనుచరుల ద్వారా పనులు చేపట్టారు. పనులు అయితే పూర్తయ్యాయి కాని బిల్లులు మాత్రం ఎప్పుడు విడుదల అవుతాయో అర్థం కాని స్థితి నెలకొంది. దీంతో ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జుల మాటలు నమ్మి లక్షల రూపాయలు అప్పులు తెచ్చి పనులు చేపట్టిన చోటా మోటా వైసిపి నేతలు దిక్కు తోచని పరిస్థితిలో ఉండి తమ ప్రభుత్వాన్నే తిట్టుకుంటున్న దుస్థితిలో వారున్నారు. రెండేళ్ల క్రితం నియోజకవర్గాల్లో సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య కేంద్ర భవనాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. అలా సచివాలయాల పరిధిలో ఉన్న మొత్తం



ఇళ్ల సందర్శన పూర్తయ్యాక అక్కడ అభివృద్ధి పనులు చేపట్టేలా, అనుమతులు వచ్చేలా ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానం జోడించింది. దీంతో ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులు చెమటోడ్చి గడప గడపకూ తిరుగుతున్నారు. ఈ పనులన్నీ దాదాపుగా వైసిపి నేతలు, ప్రజా ప్రతినిధులు అప్పట్లో చేపట్టారు. ఒక్కొక్క భవన నిర్మాణం కోసం నేతలు రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు ఖర్చు చేశారు. కానీ నేటికీ సగం బిల్లులు కూడా మంజూరు కాలేదు. దీంతో ఆ భవనాలన్ని అసంపూర్తిగానే ఉండిపోయాయి. ఇలాంటి నేపథ్యంలో గడప గడపకూ కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులను చేపట్టేందుకు ఎవరూ ముందుకు రాలేదు. బిల్లుల మంజూరులో జాప్యం ఉండదని చెప్పడంతో అభివృద్ధి పనులు చేపట్టారు. ఇప్పుడు కూడా అదే సమస్య పునరావృతం అయ్యింది.

# పోలవరానికి దిగులు..

## కేంద్ర బడ్జెట్‌లో రిక్తహస్తం
## నిధులు సాధించలేకపోతున్న జగన్ సర్కార్
## ఇలాగైతే 50 ఏళ్లకైనా పూర్తయ్యేనా?
## కర్ణాటకలోని అప్పర్ భద్రకు రూ.5,300 కోట్లు



అమరావతి: రాష్ట్రానికి ఎంతో కీలకమైన పోలవరం ప్రాజెక్టుకు జగన్ ప్రభుత్వం కేంద్రం నుంచి ఎలాంటి నిధులూ సాధించలేకపోతోంది. జాతీయ హోదా దక్కినా నిధులు చిక్కడం లేదు. అదే సమయంలో కర్ణాటకలోని అప్పర్ భద్రకు జాతీయ హోదా ఇవ్వడంతో పాటు ఈ బడ్జెట్‌లో ఏకంగా రూ. 5,300 కోట్లు కేటాయించడం గమనార్హం. పైగా ఆ ప్రాజెక్టు నిర్మాణం వల్ల దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ నష్టపోతుంది. ఒకవైపు నష్టం కలిగించే ప్రాజెక్టును నిలువరించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏమీ చేయలేకపోతోంది. మరోవైపు పోలవరానికీ నిధులూ సాధించలేకపోతోంది. కేంద్ర బడ్జెట్‌లో పోలవరం ఊసే ఎత్తలేదు. అప్పర్ భద్రకు నిధుల గురించి ఆర్థికమంత్రి ప్రస్తావించారు. యూపీ, ఎంపీల ఉమ్మడి ప్రాజెక్టు కెన్‌బెత్వాకు రూ. 3,500 కోట్ల కేటాయించారు. 'రాష్ట్రంలో అన్ని ఎంపీ స్థానాల్లో గెలిపించండి ప్రత్యేక హోదాతో సహా సర్వం సాధిస్తామని' పదేపదే చెప్పిన జగన్ ఆఖరికి రాష్ట్ర విభజన చట్టంలో జాతీయ ప్రాజెక్టుగా పేర్కొన్న పోలవరానికి కనీస స్థాయిలో కూడా నిధులు తీసుకురాలేకపోతుండడం విశేషం. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలంటే ఇంకా రూ. 25,000 కోట్లకు పైగా అవసరం. అలాంటిది ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్రం ఇచ్చింది రూ. 478 కోట్లు మాత్రమే. దిల్లీ వెళ్లిన ప్రతిసారీ సీఎం జగన్ పోలవరం నిధులపై మాట్లాడినట్లు ప్రకటనలు ఇస్తూనే ఉన్నారు. మరోవైపు ఇంతవరకు రాష్ట్రం వెచ్చించిన నిధుల్లో రూ. 2,873 కోట్లు కేంద్రం రీయింబర్స్ చేయాలి. వాటి విషయం పక్కన పెడితే తాత్కాలికంగా రూ. 10,000 కోట్లు కావాలని అడుగుతున్నా అదీ దిక్కులేదు. కేంద్రం నియమించిన కమిటీ రూ. 5,306 కోట్లకే సిఫార్సు చేసినా రీయింబర్స్ నిధులకూ దిక్కులేదు.. పోలవరం ప్రాజెక్టుకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇచ్చిన నిధులు, అవసరమైన నిధులతో పోలిస్తే ఈ ప్రాజెక్టును పూర్తి కావడానికి మరో 50 ఏళ్లు పడుతుంది. ఆలస్యం అయ్యే కొద్దీ పెరిగిపోయే అంచనా వ్యయాన్ని పరిగణనలోకి తీసుకోకుండానే ఈ పరిస్థితి. ఇక వాస్తవ దృక్పథంతో ఆలోచిస్తే పోలవరం పూర్తి చేయడం సాధ్యమేనా అనే ప్రశ్న వినిపిస్తోంది. ఎగువ రాష్ట్రం కర్ణాటక తలపెట్టిన అప్పర్‌భద్ర ప్రాజెక్టుకు స్పష్టమైన నీటి కేటాయింపులు లేకున్నా జలసంఘం అనుమతులూ, కేంద్రం జాతీయ హోదా ఇవ్వడంతో పాటు కేంద్ర బడ్జెట్‌లో ఏకంగా రూ. 5,300 కోట్ల నిధులూ కేటాయించేయడం ఆందోళన కలిగిస్తోంది. దీని వల్ల రాష్ట్రంలోని రాయలసీమ జిల్లాలు, కరవు ప్రాంతాలకు భవిష్యత్తులో నీరందక కరవు ఏర్పడే ప్రమాదమూ ఉంది. కృష్ణా ట్రైబ్యునల్ కేటాయింపులు లేకున్నా.. కర్ణాటక రకరకాలుగా నీటి లభ్యతను చూపి ప్రాజెక్టుకు అన్నీ సాధించుకుంటోంది. ఆంధ్రప్రదేశ్ దీనిపై కేంద్ర జలసంఘానికి, కేంద్ర జల్‌శక్తి శాఖకు అభ్యంతరాలు తెలియజేస్తున్నా రాజకీయంగా గట్టి ప్రతిఘటన ప్రదర్శించడం లేదు. ముఖ్యమంత్రి, మంత్రులు దీనిపై కనీసం పల్లెత్తు మాట అనడం లేదు. బంధం ఉందని బహిరంగంగా ప్రకటించారు. అయితే ఆ బంధాలేవీ రాష్ట్ర ప్రయోజనాలకు ఉపయోగపడటం లేదనేందుకు రాష్ట్రానికి వాటిల్లుతున్న ఇలాంటి నష్టాలే సాక్ష్యం.

# నిధులొస్తున్నాయి.. చిత్తశుద్ధి చూపుతారా..?



అమరావతి: గిరిశిఖర గ్రామాలు, దట్టమైన అడవుల్లోని కుగ్రామాల్లో నివసిస్తూ అభివృద్ధి ఛాయలకు ఆమడ దూరంలో ఉన్న ఆదిమ జాతి తెగల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే మహత్తర అవకాశం రాష్ట్ర ప్రభుత్వం ముందుంది. కేంద్రం వీరి సామాజిక, ఆర్థికాభివృద్ధికి మూడేళ్లలో రూ. 15 వేల కోట్లు ఖర్చు చేయనున్నట్లు బడ్జెట్‌లో ప్రకటించింది. దేశవ్యాప్తంగా ఆదిమ జాతి తెగ(పీవీటీజీ)ల జనాభాలో 1.76 లక్షల మందితో ఏపీ 5 స్థానంలో(2011 జనాభా లెక్కల ప్రకారం) ఉంది. ప్రస్తుతం వారి సంఖ్య 3,59,957కు చేరింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదిమ జాతి తెగల అభివృద్ధిపై పక్కా ప్రణాళిక రూపొందించి ముందుకు కదిలితే మూడేళ్లలో కేంద్రం నుంచి రూ. 1000 కోట్లైనా తెచ్చుకునే అవకాశముంది. ఈ నిధులతో సంతృప్తికర స్థాయిలో ఇళ్ల నిర్మాణం, తాగునీటి వసతి, పారిశుద్ధ్య నిర్వహణ, విద్య, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేసుకునే వీలుంది. రహదారులు, టెలికాం కనెక్టివిటీని అందుబాటులోకి తీసుకురావొచ్చు. పోషకాహార లోపాన్ని అధిగమించొచ్చు. యువతకు సుస్థిరాభివృద్ధికి జీవనోపాధి కల్పించొచ్చు. ఇక కావాల్సింది రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నించడమే. ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలకుగాను కేంద్రం గత బడ్జెట్‌లో రూ. 2000 కోట్లు కేటాయించగా...ఈ దఫా దాన్ని రూ. 5,943 కోట్లకు పెంచింది. రానున్న మూడేళ్లకాలంలో 740 ఆదర్శ గురుకులాలను ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. ప్రస్తుతం రాష్ట్రంలో 28 ఏకలవ్య ఆదర్శ గురుకులాలున్నాయి. ఇక్కడ 7,087 పిల్లలు చదువుతున్నారు. ప్రస్తుతం కేంద్రప్రభుత్వం బ్లాక్/తాలుకా లేదా 20వేల ఎస్టీల జనాభా ఆధారంగా ఏకలవ్య గురుకులాలను ఏర్పాటు చేస్తోంది. ఆ నిబంధన ప్రకారం రాష్ట్రంలో నిర్దేశిత ప్రాంతాలకు ఏకలవ్య గురుకులాలు ఏర్పాటు ఇప్పటికే పూర్తయింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం తాలుకా ఆధారంగా కాకుండా రెవెన్యూ డివిజన్ ప్రాతిపదికన గురుకులాలను మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరుతూ మరో 20 ఏకలవ్య గురుకులాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపింది. దీనిపై పట్టుబట్టి కేంద్రాన్ని అడిగితేనే ఇది సాధ్యపడుతుంది.

# ఫీడ్ ఉత్పత్తులపై సుంకం తగ్గించిన కేంద్రం



అమరావతి: సంక్షోభంలో ఉన్న ఆక్వా రంగానికి ఊరట లభించేలా కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఆక్వాలో మేత తయారీకి ఉపయోగించే వివిధ రకాల ఉత్పత్తులపై దిగుమతి సుంకాలను తగ్గించింది. ఈ మేరకు పరిశ్రమల యజమానులు రొయ్యలు, చేపల మేత ధర తగ్గిస్తే కిలోకు రూ. 5 వరకు ధర తగ్గుతుందని ఆక్వా రైతులు పేర్కొంటున్నారు. రొయ్యల ఉత్పత్తి, ఎగుమతుల్లో దేశవ్యాప్తంగా ఏపీ తొలిస్థానంలో ఉంది. మొత్తం ఎగుమతుల్లో 60శాతానికిపైగా రాష్ట్రంనుంచే వెళుతున్నాయి. దేశంలో ఉత్పత్తయ్యే మొత్తం చేపల్లోనూ రాష్ట్ర వాటా 30శాతంపైనే. అన్ని జిల్లాల్లో కలిపి 1.38లక్షల మంది రైతులు 5.30 లక్షల ఎకరాల్లో చేపలు, రొయ్యల సాగు చేస్తున్నారని ఇటీవలి ఈ-ఫిష్ సర్వే తేల్చింది. రాష్ట్రంలో ఏటా సగటున రూ. 6వేల కోట్ల మేర మేత వ్యాపారం సాగుతోంది. అయితే నాలుగేళ్లుగా దాణా ధరలు 35శాతానికిపైగా పెరిగాయి. గతేడాదిలోనే ధరలు మూడు సార్లు ఎగశాయి. కిలో ధర రూ. 108 వరకు చేరింది. దీనికితోడు రాయితీ విద్యుత్తు నిలిపేశారు. ఇదే సమయంలో రొయ్యల ధరలు భారీగా పతనమయ్యాయి. వంద కౌంట్ రొయ్య ధర కిలో రూ. 200 దిగువకు పడిపోయింది. అధిక శాతం రైతులు సాగు మానేసి చెరువులు ఎండబెట్టారు. ఈ నేపథ్యంలోనే రొయ్యల మేత ధర తగ్గించే దిశగా కేంద్రం చర్యలు తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా విద్యుత్తు రాయితీ వర్తింపజేస్తే ఆక్వా రంగానికి మరింత ఊరట లభిస్తుందనే అభిప్రాయాలున్నాయి.

# ఎక్స్‌ప్రెస్ హైవే భూసేకరణకు బ్రేకులు



ముదిగుబ్బ,:కొడికొండ నుంచి మేదరమెట్ల వరకు నిర్మించే గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే భూసేకరణకు మొదట్నుంచి ఆటంకాలు ఎదురవుతున్నాయి. రూ. 17 వేల కోట్ల అంచనా వ్యయంతో శ్రీసత్యసాయి, కడప, ప్రకాశం జిల్లాల పరిధిలో 332 కి.మీ. మేర నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణం చేపడుతున్నారు. భూసేకరణ కోసం సర్వేలు చేప ట్టిన అధికారులు రూ.కోట్ల విలువ చేసే భూములకు రూ.లక్షల్లో పరిహారం ఇస్తామని చెప్పడం తో అన్నదాతలు ఆగ్రహానికి గురవుతున్నారు. ముదిగుబ్బ మండలంలో భూములు కోల్పోతున్న ఓ రైతు ఇటీవల పురుగు మందు తాగేందుకు యత్నించగా పోలీసులు అప్రమత్తమై అడ్డుకున్నారు. తక్కువ ధరలకు భూములు ఇచ్చేదేలేదని రైతులు తెగేసి చెబుతున్నా పరిహారం పెంపుపై అధికారుల నుంచి స్పష్టత రావడం లేదు. శ్రీసత్యసాయి జిల్లాలో మొత్తం 24 రెవెన్యూ గ్రామాల మీదుగా గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం చేపట్టేందుకు సర్వేలు చేశారు. ఇందుకోసం సుమారు 736 ఎకరాల భూసేకరణ చేపడుతున్నారు. హైవే నిర్మించేందుకు అలైన్‌మెంట్ సిద్ధం చేయడంతో చుట్టుపక్కల భూములకు ధరలు భారీగా పెరిగాయి. ముదిగుబ్బ మండలంలోని మొలకవేములక్రాస్ సమీపంలో ఎకరం రూ.కోటితో విక్రయాలు జరిగాయి. అలాంటి భూములకు ఎకరా కేవలం రూ. 13 లక్షల పరిహారంతో అడగడంతో ఇచ్చేందుకు రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కొండగట్టుపల్లిలో రూ. 12 లక్షల విలువ చేసే భూముల్ని కేవలం రూ. 2.5 లక్షలకు అడగడంతో అన్నదాతలు ఆగ్రహంతో సర్వేను అడ్డుకున్నారు. రూ. 5 లక్షలకు పరిహారం ఇచ్చేలా ప్రతిపాదనలు పంపుతామని అధికారులు చెబుతున్నా ఇప్పటివరకు సరైన స్పష్టత రాలేదు. మార్కెట్ విలువ కంటే రిజిస్ట్రేషన్ ధర చాలా తక్కువగా ఉండటంతో నష్టపోతున్నామని వాపోతున్నారు. పరిహారం పెంచే వరకు సర్వేలు చేసేందుకు మా భూముల్లోకి రావొద్దంటి అంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రకాశం జిల్లాలోని మేదరమెట్ల వద్ద కోల్‌కతా-చెన్నై ఎన్‌హెచ్ 16వ రోడ్డు నుంచి ప్రారంభమై పులివెందుల మీదుగా సత్యసాయి జిల్లాలోని కొడికొండ చెక్‌పోస్ట్ ఎన్‌హెచ్ 44లో కలుస్తుంది. క్రాస్ వద్ద గ్రీన్‌ఫీల్డ్ హైవే వెళ్లడంతో జంక్షన్ ఏర్పాటు కానుంది. ఇందుకోసం 100 ఎకరాల భూసేకరణ చేపడుతున్నారు. ముదిగుబ్బ మండలం కొండగట్టుపల్లి వద్ద హైవే ప్రారంభమై దేవరగుడిపల్లి, సానేవారిపల్లి, మొలకవేములక్రాస్, తలుపుల మండలం లక్కసముద్రం, కదిరి మండలం పట్నం గ్రామాల మీదుగా వెళ్లడంతో కొండగట్టుపల్లి సమీపాన మరో జంక్షన్ ఏర్పాటు చేస్తున్నారు.

# రైతుల సొమ్ము స్వాహా




అనంత: ట్రాన్స్‌కోలో పనిచేస్తున్న ఒక ఏఈ తన తెలివితేటలను ప్రదర్శించి అడ్డంగా దొరికి పోయాడు. రైతులకు పరిహారంగా ఇవ్వాల్సిన మొత్తాన్ని నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి తన ఖాతాలోకి జమ చేసుకున్నాడు. తమ పరిహారం అందకపోవటంతో ఎందుకు విడుదల చేయడం లేదని రైతులు ట్రాన్స్‌కో ఉన్నతాధికారులను ప్రశ్నించటంతో అధికారులు ఆరాతీశారు. దీంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఉమ్మడి అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలకు సంబంధించిన ట్రాన్స్‌కో ప్రధాన కార్యాలయం అనంతపురంలోని బళ్లారిరోడ్డులో ఉంది. ఇందులో టీఎల్‌సీ విభాగంలో పనిచేసే ఓ ఏఈ నిధులు నొక్కేశాడు. ఉమ్మడి జిల్లా పరిధిలో భానుకోట నుంచి హిందూపురం వరకు 220 కేవీ విద్యుత్తు లైన్‌ను 60 కిలోమీటర్లు ట్రాన్స్‌కో ఏర్పాటు చేస్తోంది. ఈ లైన్‌కు సంబంధించి రమారమి 330 నుంచి 350 మీటర్ల మేర ఒక టవర్ ఏర్పాటు చేయాల్సి ఉంది. రైతుల భూముల్లో ఒక్కో టవర్ (ఫోర్‌లెగ్స్) ఏర్పాటు చేస్తే రూ. 99 వేలు పరిహారం అందజేస్తారు. అలాగే భూమిలో ఏదైనా పంట సాగుచేసి ఉంటే అందులో టవర్ ఏర్పాటుకు అయ్యే భూమి వివరాల ప్రకారం వ్యవసాయ అధికారుల నివేదికకు అనుగుణంగా నష్టపరిహారం ఇస్తారు. నేరుగా కర్షకుల పేర్ల మీదనే పరిహారం మొత్తం చెక్కుల రూపంలోనే అందజేస్తుంది. వాటిని రైతులు తమకు ఖాతాలున్న బ్యాంకుల్లో అందజేస్తే బ్యాంకు అధికారులు పరిశీలించి నిధులు జమ చేస్తారు. అయితే సదరు ఏఈ రైతుల పేర్లమీద వచ్చిన చెక్కులను తన ఖాతాలోకి మళ్లించుకుని వాడుకున్న విషయంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈ వ్యవహారంలో ఏఈ ఒక్కడే ఉన్నాడా, లేక బ్యాంకు ఉద్యోగుల సహకారం ఉందా అనే అంశాలపై ట్రాన్స్‌కో అధికారులు ఆరా తీస్తున్నారు. విషయాన్ని బయటకు పొక్కకుండా చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. సదరు ఏఈ విధుల్లో చేరినప్పటి నుంచి తన సహచర ఉద్యోగులతో కొంత మొత్తం అప్పు తీసుకోవటం, తిరిగి చెల్లించకపోవటంతో చెడ్డపేరు తెచ్చుకున్నాడు. రూ. 15 లక్షలపైగా అప్పులు చేసినట్లు ట్రాన్స్‌కో ఉద్యోగులు తెలుపుతున్నారు. రూ. 25 లక్షలకు పైగా స్వాహా చేసినా ట్రాన్స్‌కో అధికారులు మాత్రం గోప్యత పాటించటంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అక్రమాలకు పాల్పడిన అధికారిపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశాలు ఇచ్చినా.. వాటిని వెలుగులోకి రాకుండా కొంతమంది అధికారులు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. ఏఈ వ్యవహారంపై అనంతపురం, కర్నూలు ఉమ్మడి జిల్లాల కన్‌స్ట్రక్షన్ ఎస్ఈ రామకృష్ణ, అనంతపురం ట్రాన్స్‌కో టీఎల్‌సీ విభాగం డీఈఈ ఉమమాహేశ్వర్ దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా సమాచారం ఇచ్చే అధికారం తమకులేదని తెలిపారు. కార్యాలయ విషయాలను వెల్లడించలేమని పేర్కొనటం గమనార్హం.

# ఎన్నిసార్లు వచ్చారు... ఏం పరిష్కరించారు?



అంబాజీపేట,: గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబుకు నిరసన సెగ తగిలింది. గ్రామంలో ఇప్పటి వరకు సమస్యలు పరిష్కారంకాలేదని...ముఖ్యంగా రహదారులు లేక నానా ఇబ్బందులు పడుతున్నామంటూ గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. అంబాజీపేట మండలంలోని పసుపల్లి గ్రామంలో నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం ఉద్రిక్తతల మధ్యనే సాగింది. గ్రామ పొలిమేర్లలో ఎమ్మెల్యే చిట్టిబాబుతో పాటు పలువురు వైకాపా నాయకులను పసుపల్లివాసులు అడ్డుకున్నారు. ఈ నాలుగేళ్లలో మీరు మా గ్రామానికి ఎన్ని సార్లు వచ్చారు.మా గ్రామ సమస్యలు ఏం పరిష్కరించారని ఎమ్మెల్యేను పలువురు ప్రశ్నించారు. తెదేపా ప్రభుత్వపాలనలో రెండు దశాబ్దాల క్రితం నిర్మించిన రహదారులే తప్ప వైకాపా ప్రభుత్వ కాలంలో ఒక్క రహదారి కూడా నిర్మించలేదని ప్రశ్నించారు. ఈ సమయంలో స్థానికులు, వైకాపా నాయకుల మధ్య మాటల యుద్ధం కొనసాగింది. దీంతో ఒక దశలో ఉద్రిక్తత ఏర్పడింది. ఎమ్మెల్యేను గ్రామంలోకి వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. ఈ సమయంలో కొందరు గ్రామ సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. ఇలా మాట...మాట పెరగడంతో వైకాపాశ్రేణులు కల్పించుకుని గ్రామస్థులకు వ్యతిరేకంగా మాట్లాడటంతో ఇక్కడ గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో పోలీసులు రంగప్రవేశం చేశారు.ఎస్సై చైతన్యకుమార్, స్థానికుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఎమ్మెల్యే రాకుండా రోడ్డుపై బైఠాయిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై హెచ్చరించారు.దీంతో మరోసారి స్థానికులు, ఎస్సై మధ్య తీవ్రవాగ్వాదం జరిగింది.అనంతరం ఈ ఏడాది ఏప్రిల్‌లో ఇక్కడ రహదారి పనులు చేపడతామని ఎమ్మెల్యే చిట్టిబాబు హామీ ఇవ్వటంతో వివాదం సద్దుమనిగింది.

# అన్ని స్కిల్ హబ్స్‌లో శిక్షణ ప్రారంభించాలి



గుంటూరు : పరిశ్రమల్లో ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను నిరుద్యోగ యువతకు శిక్షణందించేలా జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ సంబంధిత శాఖలను సమన్వయం చేసుకుంటూ ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. స్కిల్ హబ్స్, స్కిల్ కళాశాల పనితీరుపై కలక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మతో కలసి అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన ఎనిమిది స్కిల్ హబ్స్‌లో ఇప్పటికీ శిక్షణా తరగతులు ప్రారంభించని రెండు హబ్స్‌లో 10వ తేదీ నాటికి పూర్తి స్థాయిలో శిక్షణను ప్రారంభించాలన్నారు. నైపుణ్య శిక్షణకు నిరుద్యోగ యువత నైపుణ్యాభివృద్ధి సంస్థ యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకునేలా సచివాలయ ఉద్యోగుల ద్వారా ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించేలా పట్టణాల్లో మున్సిపల్ కమిషనర్లు, గ్రామీణ ప్రాంతాల్లో ఎంపిడిఒలు చర్యలు తీసుకోవాలని చెప్పారు. నియోజకవర్గాల్లో ప్రతినెలా నిర్వహించే జాబ్ మేళాల్లో జిల్లా స్కిల్ డెవలప్మెంట్ కమిటీలోని అధికారులందర్నీ భాగస్వామ్యులను చేసి స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించి ముందస్తుగా జాబ్‌మేళాపై విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. జె.మోహనరావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ప్రణరు, ఉపాధి అధికారి రఘు, జాబ్స్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శివప్రసాదరెడ్డి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ కె.విజయ రత్నం, మెప్మా పీడీ వెంకటనారాయణ పాల్గొన్నారు.

# జనరంజక పాలన వైసిపితోనే సాధ్యం



జలుమూరు: జనరంజక పాలన వైసిపితోనే సాధ్యమని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, ధర్మాన పద్మప్రియ అన్నారు. బొడ్డపాడు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి వైసిపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలపై అరా తీశారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నామని చెప్పారు. గతంలో ప్రభుత్వ పథకాలు మంజూరు కావాలంటే మండల కార్యాలయాలు, అధికారులు, నేతల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ల ద్వారా జగనన్న మెరుగైన పాలన అందిస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో జగనన్నకు ప్రజలంతా అండగా ఉండి మరోసారి సిఎంగా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజల నుంచి పలు సమస్యలు తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిపి వాన గోపి, వైసిపి మండల కన్వీనర్ కనుసు సీతారాం, అల్లాడ చల్లవానిపేట పిఎసిఎస్ చైర్మన్లు పొన్నాన ముసలినాయుడు, పాగోటి రాజప్పలనాయుడు, సర్పంచ్ అంపోలు భాను,వైసిపి నాయకులు మొజ్జాడ శ్యామలరావు, ధర్మాన జగన్మోహన్‌రావు, తండ్యాల సుధబాబు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపాలో విభేదాలతో శుద్ధజల కేంద్రం మూత



కనగానపల్లి: కనగానపల్లి మండలంలోని కేఎన్‌పాళ్యం గ్రామంలో అధికార పార్టీ నాయకులు, కార్యకర్త మధ్య విభేదాల కారణంగా శుద్ధజల కేంద్రం మూతపడింది. దీంతో ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. తెదేపా ప్రభుత్వ హయాంలో ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం కింద శుద్ధజల కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రూ. 3కు బిందె నీటిని అందించేవారు. వైకాపా అధికారంలోకి వచ్చాక కేంద్రం నిర్వహణ బాధ్యతలను ఆ పార్టీ కార్యకర్త ఒకరు చూస్తున్నారు. అతడు ఇల్లు నిర్మించుకోవాలని భావించి ముఖ్య నాయకుల వద్దకు వెళ్లాడు. గ్రామంలో అధికార పార్టీ నాయకులు రెండు గ్రూపులుగా ఉండటం వల్ల ఒకరు అతనికి ఇల్లు మంజూరు చేయాలని, మరొక గ్రూపు నాయకులు ఇవ్వకూడదని చెప్పడంతో కార్యకర్త 20 రోజుల కిందట కేంద్రానికి తాళం వేసి తాళం చెవులను నాయకులకు ఇచ్చి వెళ్లిపోయాడు. అప్పటి నుంచి కేంద్రం తెరుచుకోలేదు. గ్రామస్థులు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న రామగిరి మండలంలోని పేరూరు గ్రామానికి వెళ్లి శుద్ధజలం తెచ్చుకుంటున్నారు. మరికొందరు పెన్నానది సమీపంలోని చెలిమల నీటిని తెచ్చుకొని తాగుతున్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**